మనం
అనంతపురం / శ్రీ సత్యసాయి జిల్లా
బుధవారం - 18 - సెప్టెంబర్ - 2024 : పేజీలు 8

## రైల్వే మంత్రికి కృతజ్ఞతలు తెలిపిన ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ

**పుట్టపర్తి - బెంగళూరు ప్యాసింజర్ 06515..06516 రైలు అనంతపురం వరకు పొడిగింపు..**



**అనంతపురం, సెప్టెంబర్ 17 మనం న్యూస్ ప్రతినిధి :** గత పార్లమెంట్ సమావేశంలో అనంతపురం జిల్లాకు ప్రజల చిరకాల వాంచ అయిన బెంగళూరుకు రైలు సౌకర్యం కల్పించాలని కేంద్ర రైల్వే మంత్రికి అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ విజ్ఞప్తి చేశారు. ఎంపీ విజ్ఞప్తి మేరకు కేంద్ర రైల్వే మంత్రి స్పందించి రైలును అనం తపురం వరకూ పొడిగించారు. ఇందుకు ఎంపీ కృతజ్ఞతలు తెలిపారు. ఎన్నో ఏళ్లగా అనంతపురం ప్రజలు ఎదురుచూస్తున్న పుట్టపర్తి - బెంగ ళూరు ప్యాసింజర్ రైలు నెంబర్ 06515,06516ను అనంతపురం వరకుపొడిగించి నందుకురైల్వే మంత్రికి ఎంపీ ధన్యవాదాలు తెలిపారు.

## జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా మాత్రల పంపిణీ

✦ ప్రతి విద్యార్థి ఆరోగ్యంగా ఉండాలి

✦ జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్,ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి



**పుట్టపర్తి, సెప్టెంబర్ 17 మనం న్యూస్ :** ప్రతి విద్యార్థి ఆరోగ్యంగా ఉండాలి అని జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ మరియుస్థానిక ఎమ్మెల్యే సింధూర రెడ్డి సంయుక్తంగా పేర్కొన్నారు. మంగళవారం పుట్టపర్తి పరిధి లోని చిన్నంపల్లి జడ్పీ హైస్కూల్ నందుజాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా మాత్రల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్ర మంలో డిఎంఅండ్హెచ్ఓ మం జువాణి, పాఠశాల హెచ్ఎం ప్రభావతి, మెడికల్ ఆఫీసర్ కులాయపు నాయక్ తదితరులు పాల్గొన్నారు, ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 19 ఏళ్ల లోపు పిల్లలు అందరూ ఆల్ బెండజోల్ మాత్రలు తప్పక వేసుకోవాలని తెలిపారు బాల బాలికలలో రక్తహీనతకు ప్రధా నంగా జీర్ణవ్యవస్థలో చేరిన నులి పురుగులు కారణమౌతు న్నా యని, వీటిని అరికట్టేందుకు

మిగతా2లో

వారి స్వలాభాలే ముఖ్యం...

# ప్రజల ఆరోగ్యాలు వారికి పట్టదా...?

**డి.హీరెహాల్ సెప్టెంబర్ 17 మనం న్యూస్ :** స్పందించిన ఎంపీటీసీ మొండి మల్లికార్జున గ్రామ ప్రజలు ఎదుర్కొంటున్న కాలుష్య వాతావరణంను నియంత్రించే దిశగా సంబంధిత అధికారులు, పాలకులు ప్రజాప్రతి నిధులతో సంభాషించి సమస్యను తీర్చేందుకు తన వంతుగా కృషి చేస్తానని వారికి హామీ ఇచ్చారు. ఇందుకు ఆ గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. కాబట్టి ఇప్పటికైనా సం బంధిత అధికారులు క్షేత్ర స్థాయిలో పర్యవేక్షించి వ్యాపారవేత్తల నిర్లక్ష్య ధోరణికి చమర గీతం పాడి తగు చర్యలు తీసు కుని ప్రజల ఆరోగ్యాలను కాపా డాలని ప్రజానీకం కోరుతోంది. ఇప్పటికైనా అధికారులు స్పందించి ప్రజల ఆరోగ్యాలను కాపా డుతారా?, లేక గాలిలో వదిలేస్తారాఅంటూ ప్రజల్లో ఓ ప్రశ్నగా మారింది.





మా ప్రాణాలను కాపాడే నాథులే కరువయారు ✦ మండి పడుతున్న ప్రజానీకం

దుమ్ము ధూళితో ప్రజల అవస్థలు, పట్టించుకునే నాథుడే కరువయ్యాడు. వారి సలాభాలే వారికి ముఖ్యం ప్రజల ఆరోగ్యం వారికి పట్టదు. ఇక వివరాల్లోకి వెళితే మండల పరిధిలోని సోమలాపురం గ్రామంలో రైల్వే స్టేషన్ ఆవరణం నందు ఐరన్ ఓర్ దిగుమతి చేసుకొని, అక్కడినుండి చుట్టుపక్కల ఫ్యాక్టరీలకు ఎగుమతిని చేసే దిశగా చేపట్టిన పనులలో అందులోనుండి ఐరన్ పొడి దుమ్ము ధూళిలో కలవడం పట్ల ఆ గ్రామంలోకి ఆ ధూళి పెద్ద ఎత్తున రావడంతో ప్రజలు ఆ గాలిని పీలిచి అనేక రోగాల బారిన పడాల్సి వస్తుందని అక్కడ గ్రామ ప్రజలు స్థానిక ఎంపీటీసీ మొండి మల్లికార్జున కు వారి ఆవేదనను తెలియుపరిచారు. వీరికే కాకుండా ఆ గ్రామ ప్రధాన రహదారి గుండా ప్రయాణించే ప్రయాణికులకు, విద్యార్థులకు ఇలా చాలామందికి తలనొప్పిగా మారింది. ప్రజల ఆరోగ్యాలను మెరుగుపరచాల్సిన అధికారులు పర్యవేక్షణ లోపం, వారి స్వలాభాలే లక్ష్యంగా పూనుకున్న దళారులు దుమ్ము దులి వెదజల్లకుండా నీరు పట్టాల్సింది పోయి మాకేం తెలియుదు అన్నట్టుగా వ్యవహరిస్తున్న తీరును అక్కడి ప్రజలు మండిపడుతున్నారు.

## నులి పురుగుల నిర్మూలనా కార్యక్రమాన్ని ప్రారంభించిన జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్



మిగతా2లో

జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమములో భాగముగా మంగళవారం మధ్యాహ్నం నగరంలోని లోని రాజేంద్ర మునిసిపల్ కార్పొరేషన్ ఉన్నత పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు 400 యం. జి.అల్బెండాజోల్ మాత్రలు పంపిణి కార్యక్రమం లాంఛనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి జిల్లా పరిషత్ చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ ,డిప్యూటీ మేయర్లు కోగటం విజయ భాస్కరరెడ్డి,సాహితి వాసంతి,జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి. డాక్టర్ ఈ.బి. దేవి. జిల్లా విద్యాశాఖ అధికారి వరలక్ష్మి, ఐ.సి.డి.యస్ ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీదేవి,డి. సి. హెచ్.యస్.డా. పాల్ రవికుమార్ లతో కలిసి జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ విద్యార్థిని , విద్యార్థులకు మాత్రలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.

**అనంతపురం,సెప్టెంబర్17 మనంన్యూస్ప్రతినిధి :** ఈ సందర్బంగా జిల్లా కలెక్టర్ మాటాడుతూ.. ఒక సంవ త్సరం వయస్సు నుండి 19 సంవత్సరాల వయస్సు వరకు పిల్ల లందరు తప్పక అల్బెండాజోల్ 400 యం.జి మాత్రలు నమిలి మింగాలన్నారు.ఎవరూ భయపడవలసిన అవసరం లేదన్నారు.అందరూ ఆరోగ్య వంతంగా ఉంటేనే చదువుతో పాటు అన్ని రకాలుగా సంతోషంగా ఉంటారన్నారు.మీతో పాటు మీ ఇంటి పరిసరాలలో ఉండే వారందరూ ఆరోగ్యంగా ఉండేలా చూడాలన్నారు. తరువాత జరిగే డి వార్మింగ్ ప్రోగ్రాం కు విద్యార్థుల తల్లి తండ్రులను కూడా వచ్చేలా చూడా లన్నారు.అలాగేజిల్లాకలెక్టర్పాఠశాలవిద్యార్థిని విద్యార్థు లకు డీవార్మింగ్ కార్యక్రమం సంబంధించి విద్యార్థుల అవగాహన కోసం సరదాగా పలు ప్రశ్నలు అడిగారు. వాటికి సరైన సమాధానం ముందుగా చెప్పిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతులు అందజేశారు.ఈ సంద ర్భంగా డియంహెచ్ఓడా ఈ.బి. దేవి మాట్లాడుతూ



గ్రామాల్లో తాగునీటి ఎద్దడి నివారణకు

# ముందు జాగ్రత్త చర్యలు చేపట్టండి

✦ శ్రీరామరెడ్డి తాగునీటి పథకం కార్మికులకు వెంటనే జీతాలు చెల్లించాలి ✦ ఎమ్మెల్యే ఎంఎస్ రాజు



**మడకశిర, సెప్టెంబర్ 17, మనంన్యూస్:** మడకశిర నియోజకవర్గంలోని 5 మండలల్లో ఏ ఒక్క గ్రామాల్లో కూడా తాగునీటి ఎద్దడి లేకుండా వాటి నివారణకు సంబంధిత శాఖ అధికారులు ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాల్సిందిగా ఎమ్మెల్యే ఎంఎస్ రాజు తెలిపారు. మడకశిర పట్టణంలోని ఆర్ అండ్ బి బంగ్లాలో మంగళవారం ఆర్డబ్ల్యూఎస్ డిఇ,ఎఇ సిబ్బందితో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ఎన్డిఎ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గ్రామాల్లో తాగునీటి సమస్యలు పరిష్కరానికి ప్రత్యేక చొరవ చూపిస్తున్న విషయం తెల్సిందేనన్నారు. ప్రభుత్వ పాఠశాలలో, రెసిడెన్సీ పాఠశాలలో తాగునీటి సమస్య పరిస్కారంనకు కొత్తగా బోరుబావులు త్రవిస్తే ఆ గంగమ్మతల్లి కరుణకటాక్షంతో సమృద్ధిగా నీళ్లుపడ్డాయాన్నారు. కొత్త బోరు బావులకు వెంటనే మోటార్లు బిగించి విద్యార్థులకు తాగునీరు సమస్యలు తలెత్తకుండా నివారించడం హర్షించదగ్గ విషయమన్నారు. అదేవిదంగా తాగునీటి సమస్యలు ఉన్న గ్రామాల్లో కొత్తగా బోరు బావులు తవ్వించి ప్రజలు ఇబ్బందులు పడకుండా చర్యలు తీసుకోవాల్సిందిగా

మిగతా2లో

## నులి పురుగుల నిర్మూలనా కార్యక్రమాన్ని ప్రారంభించిన జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్

జిల్లాలో అన్ని పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాలలో డీవార్మింగు 400 యం జి టాబ్లెట్స్ వేయడం జరుగుతుందన్నారు. మిస్ ఐన పిల్లలకు 25న అందరికి వేయడం జరుగుతుందన్నారు. కనుక ఒక సంవత్సరం వయసు నుండి 19 ఏళ్ళ పిల్లలందరూ ఆల్బెండాజోల్ 400 ఎం. జి. టాబ్లెట్స్ వేసుకోవాలని కోరారు. ఇదే సందర్భంలో స్కూల్ హెల్త్ ప్రోగ్రాం అధికారి డానారాయణ స్వామి విద్యార్థులతో హ్యాండ్ వాష్ గురించి డెమోన్స్ట్రేషన్ చేసి చేతుల శుభ్రత వల్ల ప్రయోజనాలను తెలియ జేశారు. ఐ.సి.డి.యస్. పీడీ శ్రీదేవి న్యూట్రిషన్ ప్రాముఖ్యత గురించి ప్రదర్శన ఏర్పాటు చేయగా కలెక్టర్ సందర్శించి ప్రశంసించారు. కార్యక్రమంలో ఆర్.బి.యస్ .కె. జిల్లా కో ఆర్డినేటర్ డా.నారాయణస్వామి , మునిసిపల్ హెల్త్ ఆఫీసర్ డా.విష్ణుమూర్తి ,యం.ఆర్.ఓ.శ్రీహరికుమార్,యం.ఈ.ఓ.వెంకటస్వామి,ఆరోగ్య బోధనా అధికారి గంగాధర్, పాఠశాల ప్రధానోపాధ్యా యుడు రామాంజినేయులు, ఆర్.బి.యస్.కే.మేనేజర్రజిత,వైద్యసిబ్బంది. పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## గ్రామాల్లో తాగునీటి ఎద్దడి నివారణకు ముందు జాగ్రత్త చర్యలు చేపట్టండి

ఎమ్మెల్యే ఆర్డబ్ల్యూఎస్ ఇంజనీర్లకు పలు సూచనలు, సలహాలు నిచ్చారు. అదే విదంగా శ్రీరామరెడ్డి తాగునీటి ప్రాజెక్ట్ కార్మికులకు బకాయి ఉన్న జీతాలను గుత్తేదారుడు తక్షణమే చెల్లించేవిదంగా సంబంధిత శాఖ అధికారులు గట్టి చర్యలు తీసుకోవాలన్నారు. ఏదిఏమైనను గ్రామాల్లో తో పాటు మడకశిర నగరపంచాయతీలో ప్రజలు తాగునీరు కోసం ఇబంధులు పడకూడదని అందుకు అధికారులు ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కుంచిటి వక్కలిగా సాధికారత కన్వీనర్ వీఎం పాండురంగప్ప, టిడిపి రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి, టిడిపి రైతు రాష్ట్ర అధికార ప్రతినిధి కెవన్ పల్లి సురేష్ తదితరులు ఆర్డబ్ల్యూఎస్ డిఇ మనునాయక్, నగరపంచాయతీ ఎఇ మురళి ధర్, 5మండలాలకు చెందిన ఆర్డబ్ల్యూఎస్ ఇంజనీర్లు, టిడిపి మడకశిర మండల కన్వీనర్ లక్ష్మీనారాయణ, పట్టణఅధ్యక్షుడు వాల్మీకి మనోహర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా మాత్రల పంపిణ

ఏటా జాతీయ నులిపురుగుల నివారణ దినాన్ని ఉద్యమ స్థాయిలో నిర్వహించడం జరుగుతోందన్నారు. ఈ సంవత్సరం ఈ కార్యక్రమాన్ని ఈ రోజు జిల్లా వ్యాప్తంగా విస్తృత స్థాయిలో నిర్వహించేందుకు వివిధ శాఖల సమన్వ యంతో అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని తెలిపారు. 1 నుండి 19 వయస్సు కలిగిన సుమారు 3,81,000 మంది ఉన్నారు వారందరికీ ఈరోజు అన్ని శాఖల సమన్వంతో 96.98 శాతంఅల్ బెండజాల్ మాత్రలు వేయడం జరిగిందని పేర్కొన్నారు మిగిలిన వారికి సెప్టెంబర్ నెల 20వ తేదీన డి వార్మింగ్ మాత్రలు ఉచితంగా ఇవ్వడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ మాత్రలను, రెండేళ్ల లోపు పిల్లలకు అర టాబ్లెట్, 2 నుండి 19 ఏళ్ల లోపు పిల్లలకు పూర్తి టాబ్లెట్ ను, ఏదేని ఆహారం స్వీకరించిన తర్వాత శుభ్రమైన త్రాగునీటితో వేసేలా ఉపాధ్యాయులు, ఆశావర్కరులు, ఎఎన్ఎంలు, పారామెడికల్ సిబ్బందికి సమగ్ర అవగాహన కల్పించాలని సూచించారు. మాత్రలను సప్పరించాలని తెలిపారు. అనంతం చేతులు ఎలా పరిశుభ్రంగా ఉంచుకోవాలని డెమో ద్వారా విద్యార్థులు తిలకించారు. అనంతరం స్థానిక ఎమ్మెల్యే మాట్లాడుతూఅల్ బెండజాల్ మాత్రల పంపిణీతో పాటు ఆహారం తీసుకునే ముందు సబ్బుతో చేతులు శుభ్రంగా కడుగుకోవడం, గోళు కత్తిరించుకోవడం, చెప్పులు ధరించడం వంటి ఆరోగ్య అలవాట్ల గురించి పిల్లలందరికీ తప్పని సరిగా తెలుసుకోవాలని తెలిపారు, విటమిన్ ఏ,బి,సి,డి, ఈ, గురించి విద్యార్థులకువివరించారు,ఆరోగ్యవంతమైన భావి పౌరులను దేశానికి అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని, అధికారులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, ఆరోగ్య సిబ్బంది సమిష్టిగా జాతీయ నులిపురుగుల నివారణ కార్యక్రమాన్నిజిల్లాలో విజయవంతం చేయాలని ఆమె పేర్కొన్నారు. అనంతరంకలెక్టర్,స్థానికఎమ్మెల్యే,విద్యార్థులకు, మాత్రలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, ఉపాధ్యాయులు, పాల్గొన్నారు.



# ప్రధానమంత్రి ఆవాస్ యోజన 2.0 ప్రారంభం

**లబ్దిదారులకు ఇళ్ల తాళాలు అందజేత - జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్,స్థానిక ఎమ్మెల్యే సింధూర రెడ్డి**




**పుట్టపర్తి, సెప్టెంబర్ 17 మనంన్యూస్ :** పేద ప్రజల సొంతింటి కలను సాకారం చేసేందుకు, ప్రధానమంత్రి ఆవాస్ యోజన 2.0 పథకాన్ని దేశ ప్రధాని గౌరవ నరేంద్రమోదీ మంగళవారం ప్రారంభించారు. పట్టణ ప్రాంత పేదల కోసం పిఎంఏవై అర్బన్, గ్రామీణ ప్రాంతాలకోసం పిఎంఏవై గ్రామీణ్ పథకాలను ప్రవేశపెట్టారు. లబ్ధిదారులకు ఇళ్లు పంపిణీ చేశారు. ఒడిషా రాష్ట్రంలో అత్యంత వేడుకగా జరిగిన ఈ కార్యక్రమాన్ని జిల్లాలో ప్రత్యక్ష ప్రసారం చేశారు. పిఎంఏవై ప్రారంభ కార్యక్రమాన్ని కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాలులోజిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్, స్థానిక ఎమ్మెల్యే సింధూర రెడ్డి, మున్సిపాలిటీ చైర్ పర్సన్ ఓబులపతి, హౌసింగ్ పీడీ వెంకటనారాయణ, పుట్టపర్తి మున్సిపాలిటీ కమిషనర్ ప్రహ్లాద తిలకించారు. పిఎంఏవై గ్రామీణ్ పథకం క్రింద పుట్టపర్తి మున్సిపాలిటీ పరిధిలో ఎనిమిదవ వార్డ్ సంబంధించిన ఏ తులసి, ఐదవ వార్డుకు సంబంధించిన పల్లవి, 14 వార్డుకు సంబంధించిన సరస్వతి, 15 వార్డుకు సంబంధించిన శాంతమ్మ బాయ్, నాలుగో వార్డుకు సంబంధించిన సుగుణమ్మ, వినోద్ వార్డుకు సంబంధించిన పద్మావతి, నాగమణి, ఆరో వార్డుకు సంబంధించిన సుమ బాయ్, 11వ వార్డుకు సంబంధించిన ఎస్ అమీనాఇంటి నిర్మాణాన్ని పూర్తిచేయగా, వారికి ఇళ్ల తాళాలను అందజేశారు. ప్రభుత్వ పథకాన్ని వినియోగించుకొని ఇళ్లను పూర్తి చేసుకున్నందుకు లబ్దిదారులను కలెక్టర్, ఎంఎల్ఏ అభినందించారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ అధికారులు, మున్సిపాలిటీ, మెప్మా, టిడ్కో ఇతర అధికారులు, పెద్ద సంఖ్యలో లబ్దిదారులు పాల్గొన్నారు.



# అక్రమాలకు పాల్పడిన డీలర్

**సహకరించిన రెవెన్యూ సిబ్బంది - చనిపోయిన, ఊరి వదిలి వెళ్ళిన వారి నిత్యవసర సరుకులు స్వాహా**

**డీలర్‌పై చర్యలు తీసుకోవాలని గ్రామస్తుల వినతి - ఆర్డీవోకు, తహశీల్దార్‌కు ఫిర్యాదు చేసిన గ్రామస్తులు**



**బెలుగుప్ప సెప్టెంబర్ 18 మనంన్యూస్ :** అక్రమాలకు పాల్పడిన డీలర్ పై చర్యలు తీసుకోవాలని, గ్రామస్తులు పేర్కొంటున్నారు. చనిపోయిన బతుకు తెరువు కోసం వెళ్లిన వారి కార్డులు తమ దగ్గరే ఉంచుకొని ప్రతినెల నిత్యవసర వస్తువులు స్వాహా చేశారని, ఆ డీలర్ పై వెంటనే చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు. ఈ విషయమై కళ్యాణదుర్గం ఆర్డీవోకు, బెలుగుప్ప తాసిల్దార్ కు గ్రామస్తులు ఫిర్యాదు చేశారు. వివరాల్లోకి వెళితే బెలుగుప్ప మండల కేంద్రానికి చెందిన వైఎస్ఆర్సిపి పార్టీ నాయకులు కురుబా కర్ణాకర్ భార్య అనంతమ్మ నెంబర్ 2 స్టోర్‌ను గత కొన్ని సంవత్సరాలుగా లబ్ధిదారులకు నిత్యవసర వస్తువులను పంపిణీ చేస్తుంది. అయితే గత కొన్ని సంవత్సరాలుగా గ్రామంలో చనిపోయిన వారివి,మరియు బ్రతుకుతెరువు కోసం వలస వెళ్లిన లబ్ధిదారులవి ముఖ్యంగా అంత్యోదయ కార్డులను తమ దగ్గరే ఉంచుకొని తాసిల్దార్ కార్యాలయంలో పనిచేస్తున్న ఒక విఆర్ఏ తో వేలిముద్రలు వేయించుకొని వాటిని ప్రతినెల స్వాహా చేస్తున్నట్లు మంగళవారం బయటపడింది. ఈ విషయం తెలిసిన వెంటనే గ్రామస్తులు మరియు జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యదర్శి మల్లికార్జున, జిల్లా తెలుగుదేశం నాయకులు పెద్ద తిప్పయ్య లతో కలిసి తాసిల్దార్ కు ఫిర్యాదు చేయడం జరిగింది. కడు నిరుపేదలైన బతుకు తెరువు కోసం వెళ్లిన వారి నిత్యావసర వస్తువులను అదేవిధంగా మరణించిన వారి బియ్యం కార్డులను వారి దగ్గర ఉంచుకొని స్వాహా చేస్తున్నట్లు కళ్యాణదుర్గం ఆర్డీవోకు బెలుగుప్ప తాసిల్దార్ కు వారు ఫిర్యాదు చేశారు. వీరిపై కఠిన చర్యలు తీసుకోవాలని వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఇందుకు స్పందించిన తాసిల్దార్ షర్మిల కచ్చితంగా ఈ రోజే గ్రామంలో ఆర్ఐ , డిటి , విఆర్ఓ లతో ఎంక్వయిరీ చేయిస్తామని వారు హామీ ఇవ్వడం ఇవ్వడం జరిగింది. గతంలో స్టోర్ నెంబర్ 2 పై ఎన్నోసార్లు తనిఖీలు నిర్వహించిన తాను ఎలాంటి తప్పు చేయలేదని 24 గంటల్లో ఎప్పుడైనా వచ్చి స్టోర్ ను స్టోర్ తనిఖీ చేసుకోవచ్చని తాను ఎప్పుడూ కరెక్ట్ గా ఉంటానని స్టోర్ డీలర్ అధికారులకు తెలియజేసేవారు. తాను ప్రతి నెల 98 శాతం లబ్ధిదారులకు నిత్యవసర వస్తువులను పంపిణీ చేస్తానని తాను ఎలాంటి అక్రమాలకు పాల్పడి లేదంటూ అధికారులకు తెలియజేసే వారు. స్టోర్ నెంబర్ 2 విషయమై స్థానిక నాయకులు రహస్యంగా ఎంక్వయిరీ చేయగా వారి అక్రమాలు మంగళవారం బయటపడ్డాయి. దీంతో తాసిల్దార్ నేడే రెవిన్యూ సిబ్బందితో ఎంక్వయిరీ కోసం రెండు కమిటీలు నిర్వహించి ఎంక్వయిరీ చేస్తున్నామన్నారు.

## హరేసముద్రం గ్రామంలో ఘనంగా స్వచ్ఛత హి సేవా కార్యక్రమం

**బొమ్మనహాల్ సెప్టెంబర్ 17 మనం న్యూస్ :** ప్రభుత్వ ఆదేశాల మేరకు అక్టోబర్ 2 గాంధీ జయంతి వరకు 15 రోజులపాటు నిర్వహించే స్వచ్ఛత హి సేవా కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరూ పాలు పంచుకోవాలని గ్రామ సచివాలయ సిబ్బంది, ఉపాధ్యాయులు,స్థానిక ఆరోగ్య సిబ్బంది పిలుపునిచ్చారు. ఇక వివరాల్లోకి వెళితే మండల పరిధిలోని హరేసముద్రం గ్రామంలో మంగళవారం స్వచ్ఛత హి సేవా కార్యక్రమంలో భాగంగా మాస్ క్లీనింగ్ డ్రైవ్ నిర్వహించారు. ఆ గ్రామంలోని ఫ్లాకార్డ్లు చేతపట్టి విద్యార్థులు నినాదాలతో



పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఇందులో భాగంగానే పలు వీధులలో అపరిశుభ్రంగా ఉన్న పరిసరాలను గ్రామ ప్రజలతో కలిసి క్లీనింగ్ డ్రైవ్ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గాంధీజీ కలలు గన్నా స్వచ్ఛమైన భారతదేశం సాధించాలంటే స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ్ ను ఏర్పాటు చేసే లక్ష్యం దిశగా కృషి చేస్తామని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, గ్రామ పెద్దలు, పల్లి తిప్పే స్వామి ( మాజీ సర్పంచ్), రామకృష్ణ( యాదవ్ సంఘం మండలఅధ్యక్షుడుబొమ్మనహాల్),మల్లికేతి విజయ్, పల్లి పాతన్న, దివాకర్( వాల్మీకి జిల్లా ఉపాధ్యక్షుడు),విద్యార్థులు, అధ్యాపకులు, సచివాలయ సిబ్బంది, గ్రామ ప్రజలు, ఏఎన్ఎం, ఆశాలు, అంగన్వాడీ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## మా స్టోర్ నే సీజ్ చేస్తావా : నీకు ఎంత ధైర్యం, నీ అంత చూస్తా

**తహశీల్దారును బెదిరించిన వైఎస్ఆర్సిపి నాయకుడు అంకంపల్లి గోపాల్ రెడ్డి**

**బెలుగుప్ప సెప్టెంబర్ 18 మనంన్యూస్ :** మా స్టోర్ నే సీజ్ చేస్తావా, నీకు ఎంత ధైర్యం ,నీ అంత చూస్తా, అంటూ వైఎస్ఆర్సిపి నాయకుడు అంకంపల్లి గోపాల్ రెడ్డి తాసిల్దార్ షర్మిలను ను బెదిరించారు. మంగళవారం తహశీల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహశీల్దార్ మహమ్మద్ పీరా, రెవెన్యూ ఇన్స్పెక్టర్ నగేష్, బెలుగుప్ప మండల రెవెన్యూ అధికారి ఎర్ర స్వామిల సమక్షంలో తహశీల్దార్‌నుబెదిరించడంజరిగింది. మంగళవారంవైయస్ఆర్సీపీనాయకుడు అంకంపల్లి గోపాల్ రెడ్డిమాట్లాడుతూ విజిలెన్స్ అధికారులతో నా స్టోర్ ను ఎంక్వయిరీ చేయిస్తావానేను ఎలాంటి తప్పు చేయలేదు. నేను మండలంలో పేరు పొందిన వైఎస్ఆర్సిపినాయకుడిని,నా స్టోర్ నే సీజ్ చేస్తావా అంటూ తాసిల్దార్ షర్మిలను బెదిరించడంజరిగింది. చూస్తా నీ అంతు చూస్తా అంటూ ఆయన మాట్లాడారు.

# అధైర్య పడవద్దు అండగా ఉంటా



**బాధిత కుటుంబాలకు మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి భరోసా**

**ఓడిచెరువు, సెప్టెంబర్ 17, మనంన్యూస్:** అధైర్యపడవద్దు.. మీకు అన్ని విధాలుగా నేను అండగా ఉంటానని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి కుటుంబాలకు భరోసా ఇచ్చారు.ఓడి చెరువు మండలం వేమారెడ్డిపల్లికి చెందిన టీడీపీ సీనియర్ నాయకుడు నాగరాజు కుమారుడు మహేష్ రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం తో ఈ విషయాన్ని తెలుసుకున్న మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి వారి ఇంటి వద్దకు వెళ్లి పార్థివ దేహాన్ని సందర్శించి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. మృతుడు మహేశ్ తండ్రి నాగరాజు వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. బాధలో ఉన్న ఆ కుటుంబానికి కొంత ఆర్థిక సాయం అందించారు. అనంతరం మండల కేంద్రానికి చెందిన శ్రీనివాసులు ఇటీవలే మరణించడంతో భార్య శివమ్మను పరామర్శించి ఓదార్చారు. ఆపదలో ఉన్న ఆ కుటుంబానికి కొంత ఆర్థిక సాయం అందించారు. అక్కడి నుంచి ఈడిగ కృష్ణమూర్తి భార్య సరస్వతమ్మ మృతి చెందారు. ఆమె భౌతికాయానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. రోదిస్తున్న ఆ కుటుంబాన్ని మాజీ మంత్రి ఓదార్చారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి పెట్టా ఓబుల్ రెడ్డి కన్వీనర్ జయచంద్ర సీనియర్ నాయకులు జయన్న మహబూబ్ బాషా టైలర్ నిజం వలి అంజినప్ప చికెన్ షాను కంచి సురేష్ సొది నాగరాజు సునీల్ జయరాం రెడ్డి పలువురు టిడిపి,జన సేన బిజెపి నాయకులు, కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



# పర్యావరణాన్ని పరిరక్షిద్దాం...పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుందాం



**సోమందేపల్లి టౌన్ సెప్టెంబర్ 17 మనం న్యూస్ :**
పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుందాం, తద్వారా పర్యావరణాన్ని కాపాడుకుందాం అంటూ ఇన్చార్జ్ ఎంపీడీవో సరస్వతీ,సర్పంచు గంగాదేవి, హిందూపురం పార్లమెంటు తెదేపా కార్యవర్గ సభ్యులు నీరు గంటి చంద్రశేఖర్ పిలుపునిచ్చారు. మంగళవారం సర్పంచ్ ఆధ్వర్యంలో స్వచ్ఛత హీ సేవా కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగ స్థానిక పంచాయితి కార్యాలయం నుండి గ్రామ పుర వీధుల్లో,ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు, కూటమి నాయకులు, ఉపాధ్యాయులు,సచివాలయ ఉద్యోగులు ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఎన్టీఆర్ సర్కిల్లో మానవ హారంగా ఏర్పడి, విద్యార్థులతో,ఉపాధ్యాయులతో,నాయకులతో ప్రమాణం చేయించారు. స్వచ్ఛ భారత్ వారోత్స వాలలో భాగంగ ఈ కార్యక్రమం చేపట్టామని, గాంధి జయంతి వరకు ప్రతి రోజు ఓ కార్యక్రమం ఉంటుందన్నారు. అనంతరం హిందుపురం పార్ల మెంటు తేదేపా కార్యదర్సి నీరుగంటి చంద్రా మాట్లాడుతు మన పరిశరాలను శుభ్రంగ ఉంచు కోవాలని,చెత్త ఎక్కడ బడతే అక్కడ వేయకుండా చూడా లని అన్నారు. గ్రామ లలో పచ్చదనాన్ని నెలకొంటే వాతావరణ కాలుష్యంతో పాటు, ప్రతి జీవిమనుగడకుదోహదపడుతుందన్నారు. అనంతరం స్థానిక పెద్దమ్మ గుడి పరిసరాలలో ఉన్న చెత్తనుశుభ్రపరచారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్సిరామాంజినేయులు,సోమం దేపల్లిటౌన్ తేదేపాఅద్యక్షుడుసూరి,దండోరనాయకులు సుర్య నారాయణ,మాజిఎంపిటిసి కిష్టప్ప, ఆకుల రమణ, డీలర్లుఈడిగశ్రీనివాసులు,తూముకుంట బాలు, పెద్దకోడిపల్లిమురళి,ప్రకాష్,జనసైనికులు శిరిషా, సరస్వతి,రమేష్సచివాలయఉద్యో గులు, ఉపాధ్యా యులు,పంచాయితి కార్మికులు పాల్గొన్నారు...




# నేటి నుంచి స్వచ్ఛతా హి సేవా కార్యక్రమాలు

**విద్యార్థినులతో ర్యాలీ - పారిశుధ్య కార్మికులకు పారిశుధ్యంపై అవగాహన - స్థానిక ఎంపీడీవో రఘునాథ గుప్త**



**గోరంట్ల సెప్టెంబర్ 17 మనంన్యూస్ :**
శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ ఆదేశాల మేరకు మండల పరిధిలో ఈ నెల 17 నుంచి అక్టోబర్ 1వ తేదీ వరకూ స్వచ్ఛతా హి సేవా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఎంపీడీవో రఘునాథ గుప్తా తెలిపారు. మంగళవారం స్థానిక ఎంపీడీవో రఘునాథ గుప్త ఆధ్వర్యంలో స్వచ్ఛత హీ సేవా కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్ర మంలో భాగంగా పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల పాఠశాల వద్దనుండి విద్యార్థినులు ఉపాధ్యాయులతో కలిసి పట్టణంలో ర్యాలీ నిర్వహించి, బస్టాండ్ సర్కిల్లో మానవ హారంగా ఏర్పడి పారిశుధ్యం పై వివరంగా తెలియజేశారు. తదనంతరం పాఠశాలలో పారిశుద్ధ్య కార్మికుల యొక్క హెల్త్ చెకప్ లు మరియు తడి చెత్త పొడి చెత్త వేరు చేయు విధానము పై అవగాహన సదస్సు నిర్వహించారు.ఈసందర్భంగా ఎంపీడీవో రఘునాథ గుప్త మాట్లాడుతూ స్వభావ్ స్వచ్ఛత - సంస్కార్ స్వచ్ఛత నినాదంతో స్వచ్ఛతా హి సేవా కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు,. స్వచ్ఛతా హి సేవా కార్యక్రమాల్లో భాగంగా మంగళవారం 17న ప్రారంభమై 18 నుంచి అక్టోబర్ 1వ తేదీ వరకూ పలు కార్యక్రమాలు నిర్వహించడం జరుగు తుందని,స్వచ్ఛతా హి భగీదరిలో భాగంగా తల్లి పేరుతో ఒక మొక్క నాటడం, మెప్మా, డ్వాక్రా, స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో స్థానిక స్వచ్ఛతా కార్యక్రమాలపై అవగాహనా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. విద్యుత్, నీరు ఆదా, ప్లాస్టిక్ నిరోధం, తాగునీరు క్లోరినేషన్ చేయడం, ఆరోగ్యకరమైన జీవితం, తదితర అంశాలపై అవగాహన కలిగించనున్నట్లు తెలి పారు. సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం, పార్క్లో, గ్రామంలో సెల్ఫీ పాయింట్లు ఏర్పాటు చేయడం, సాలిడ్ వేస్ట్ భవనాలకు పెయింటింగ్ చేయడం, అన్ని విద్యాసంస్థల్లో స్వచ్ఛతా ప్రతిజ్ఞ చేయించడం,స్వచ్ఛ పంచాయత్, వార్డుల్లో పోటీలు, ర్యాలీలు, మానవహారం నిర్వహించడం కార్యక్ర మాలు జరుగుతాయని,.విద్యార్థులు తయారుచేసిన వస్తువులను గాంధీ జయంతి రోజున ఎగ్జిబిషన్ ఏర్పాటు చేసి ఆకర్షణీయ వస్తువులు తయారు చేసినవారికి నగదు బహుమతులు అందిస్తా మని, సఫాయి మిత్ర సురక్ష శివిర్ కార్యక్రమంలో భాగంగా వైద్య ఆరోగ్య సేవలు, పారిశుధ్య పనివారిని గుర్తించి పిపిఇ కిట్లను అందించడం, ప్రభుత్వ పథకాలను అందించడం, లబ్ధిదారుని ఆయా పథకాలకు మాపింగ్ చేయడం, మొబైల్ హెల్త్ క్యాంపుల నిర్వహణ, సఫాయి మిత్రలకు ఆరోగ్య అవగాహనా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని,. బాలల సురక్షా కార్యక్రమాలు, వాక్సినేషన్ డ్రైవ్, పోషకాహార పంపిణీ, హెల్త్ ఇన్సురెన్స్ నమోదుకు సహకారం, స్కిల్ డెవలప్మెంట్ వర్క్ షాప్స్, చివరిగా సన్మాన కార్యక్రమాలు జరుగుతాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి రఘు నాథ గుప్తా మరియు మండల విద్యాశాఖ అధికారి, గ్రామపంచాయతీ సిబ్బంది, సచివాలయ సిబ్బంది, పాఠశాల ఉపాధ్యాయులు, ప్రజా ప్రతినిధులు, పారిశుధ్య సిబ్బంది పాల్గొన్నారు.



# ఎమ్మెల్యేను కలసిన అడిషనల్ ఎస్పీ శ్రీనివాసులు



**పుట్టపర్తి సెప్టెంబర్ 17 మనంన్యూస్ :** పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డిని మంగళవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అడిషనల్ ఎస్పీ శ్రీనివాసులు మర్యాద పూర్వకంగా కలసి పుష్ప గుచ్ఛం అందజేశారు.

# వైద్య విద్యను ప్రైవేటీకరిస్తే ఉద్యమిస్తాం

**ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి రాచేపల్లి సూర్యప్రకాష్**



**సింగనమల సెప్టెంబర్ 17 మనంన్యూస్ :**
2024-25 విద్యా సంవత్సరం నుండి నూతన మెడికల్ కళాశాలలు నడపలేమని ఎన్ఎంసికి లేఖ రాయడం దౌర్భాగ్యం అని,వైద్య విద్యను ప్రైవేటీకరణ చేస్తే ఉద్యమిస్తామని కూటమి సర్కార్ను ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి రాచేపల్లి సూర్యప్రకాష్ హెచ్చరిం చారు. సోమవారం సింగనమల లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లా డారు. పేద, సామాన్య విద్యార్థులకు వైద్య విద్య అందకుండా సీఎం చంద్రబాబు కుట్ర చేస్తున్నార న్నారు. ఈ ఏడాది ఐదు కళాశాలలు, వచ్చే ఏడాది మరో ఏడు మెడికల్ కళాశాలలు ప్రారంభించేలా కార్యాచరణను గత వైఎస్సార్సీపీ ప్రభుత్వం రూపొందించి 1,750 ఎంబీబీఎస్ సీట్ల భర్తీకి చర్యలు తీసుకుందని గుర్తు చేశారు. వాటిని నిర్వ హించడం చేతకాక కొత్త కళాశాలలను రద్దు చేసే యోచనలో సీఎం చంద్రబాబు ఉండడం సిగ్గు చేటన్నారు. వెంటనే వైద్య కళాశాలలను ప్రారం భించి, సీట్ల భర్తీకి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సమావేశంలో స్థానిక ఎస్ఎఫ్ఐ నాయకులు పాల్గొన్నారు.

# తూకాలలో అవకతవకలకు పాల్పడితే కేసులు నమోదు చేస్తాం

**కొలతలు తూనికల అధికారి శివశంకర్**



**సోమందేపల్లి టౌన్ సెప్టెంబర్ 17 మనంన్యూస్:**
మండల కేంద్రంలో మంగళవారం కొల తలుతూనికల అధికారి శివశంకర్ కిరాణా షాపులను ఆకస్మిక తనిఖీ చేసారు. ప్రజలు నిత్యం తమ అవసరాలకు కొనే నిత్యావసర సరుకులలో తూకాలు తగ్గిన, అదేవిధంగా బియ్యం పాకెట్లలో తూకా లలో వ్యత్యా సాలు ఉన్న ఆ షాపులూ సీజ్ చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. అయితే అధికారులు దాడులు చేస్తారన్న ముందస్తు సమాచా రంతో గ్రామంలోని కిరాణా షాపు లన్ని మూతపడ్డాయి. స్థానిక ఎన్టీఆర్ సర్కిల్లో తూనికల అధికారి చంద్రశేఖర్ విలేకరులతో మాట్లాడుతూ ప్రజలకు, వినియో గదారులకు నిత్యావసర వస్తువులు అవ సరం అని,ప్రభుత్వం అందించే పౌర సరఫరా షాపులలో కాని,పలు కిరాణా షాపులలో కాని తూనికలు,కొలతలు తక్కువ చేస్తే వారి పై కఠిన చర్యలు ఉంటాయన్నారు. సోమందేపల్లికి తాము వస్తున్న సమాచారాన్ని అందుకున్న షాపుల యజమానులూ తమ షాపులు మూసేసారని,త్వరలో మళ్ళీ ఆకస్మిక దాడులు చేస్తామన్నారు. ఎవరైన కొలతలు,తూనికలు సరిగ్గా వేయకుంటే 7989005014 నెంబరుకు సమాచారం అందించాలని ఆయన కోరారు.



# ప్రభుత్వ హాస్టల్ విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలి

కుందుర్పిలో గురుకుల పాఠశాల నిర్మాణాన్ని పూర్తి చేయాలి - ప్రభుత్వ విద్యసంస్థలను అభివృద్ధి చేయాలి

కార్పొరేట్ విద్యాసంస్థలలో ఫీజ్ నియంత్రణ చట్టాన్ని అమలు చేయాలి - ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కుల్లాయి స్వామి



**కళ్యాణదుర్గం సెప్టెంబర్ 17 మనంన్యూస్ :** కళ్యాణదుర్గం పట్టణంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు ఏఐఎస్ఎఫ్ నియోజకవర్గ మహాసభలను నియోజక`వర్గ నాయకులు నవీన్ అధ్యక్షతన నిర్వహించుకోవడం జరిగింది ముఖ్య అతిథులుగా ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కుల్లాయిస్వామి జిల్లా కోశాధికారి హనుమంతు హాజరయ్యారు ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కుల్లాయిస్వామి మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ హాస్టల్ విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని కోరారు హాస్టల్ విద్యార్థులకు పెండింగ్లో ఉన్న మెస్ కాస్మోటిక్ చార్జీలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు పాతబడిన ప్రభుత్వ హాస్టలను నూతన భవనాలు నిర్మించాలని కోరారు కళ్యాణ్ దుర్గం నియోజకవర్గంలో కుందుర్పి మండలంలో పెండింగ్లో ఉన్న గురుకుల పాఠశాల నిర్మాణాన్ని పూర్తిచేసి పేద విద్యార్థులకు విద్యను అందించేందుకు కృషి చేయాలి ప్రభుత్వ విద్యాసంస్థలలో మరమ్మతుల కోసం రాష్ట్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేయాలి కార్పొరేట్ ప్రైవేట్ విద్యాసంస్థలలో ఫీజు నియంత్ర చట్టాన్ని తీసుకువచ్చినప్పటికీ అవి అమలుపరచడంలో జిల్లాలో ఉన్న విద్యాశాఖ అధికారులు వైఫల్యం చెందారు నూతన రాష్ట్ర ప్రభుత్వం అయినా ఫీజు నియంత్ర చట్టాన్ని కార్పొరేట్ విద్యాసంస్థలలో పటిష్టంగా అమలు చేసి జిల్లా విద్యాశాఖ అధికారులు దానిని సక్రమంగా అమలు చేస్తున్నారా లేదా అని రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఒక అధికారిని నియమించాలి నరేంద్ర మోడీ ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి వచ్చినప్పటికీ విద్యను కాషాయీకరణ చేసే దానికి ప్రయత్నం జరుగుతోందని దేశ స్వతంత్రం కోసం పోరాటటువంటి చరిత్రను పాఠ్యాంశాల్లో తీసేసి భారత దేశ స్వాతంత్ర పోరాటంలో సంబంధం లేనటువంటి వ్యక్తుల చరిత్రను పాఠ్యాంశాల్లోకి తీసుకురావడానికి తప్పు పట్టారు ఎన్డీఏ ప్రభుత్వం ఎన్నికల్లో హామీలో భాగంగా జీవో నెంబర్ 77 రద్దు చేస్తూ ఉన్నత చదువులు చదువుకునేందుకు విద్యార్థులకు అవకాశం కల్పించాలన్నారు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు విద్యారంగంలో ఉన్న సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 19 20వ తేదీలలో కళ్యాణ్ దుర్గం పట్టణంలో జిల్లా మహాసభలు నిర్వహించుకోబోతున్నాం ఆ మహాసభలలో విద్యారంగ సమస్యల పైన సుదీర్ఘంగా చర్చించి భవిష్యత్తు కార్యాచరణ ప్రకటిస్తామని తెలిపారు అనంతరం కళ్యాణ్ దుర్గం నియోజకవర్గ నూతన కౌన్సిల్ను ఎన్నుకున్నారు నియోజకవర్గ అధ్యక్షులుగా సిద్దు ఉపాధ్యక్షులుగా హర్షవర్ధన్ మౌలిక కవిత సింహాద్రి ప్రధాన కార్యదర్శిగా నవీన్ సహాయ కార్యదర్శిలుగా బాలు ఆసిఫ్ సైలు సంతోష్ కోశాధికారిగా పవన్ 21 మంది కార్యవర్గ సభ్యులు 43 మంది కౌన్సిల్ సభ్యులతో నూతన కమిటీని ఎన్నుకున్నట్లు అనంతపురం జిల్లా ప్రధాన కార్యదర్శి కుల్లాయిస్వామి ప్రకటించారు ప్రకటించారు.

# ప్రభుత్వ,ప్రవేట్ పాఠశాలల్లో విద్యార్థి, విద్యార్థినిలకు ఆల్బెండజోల్ మాత్రలు



**గోరంట్ల సెప్టెంబర్ 17 మనంన్యూస్ :** జాతీయ నులిపురుగుల నివారణ దినం సందర్భంగా గోరంట్ల పట్టణంలోని ఎంఆర్సి స్కూల్ ఆవరణంలో మంగళ వారం గోరంట్ల మండల ప్రజా పరిషత్ అధికారి రఘునాథ గుప్తా మరియు గోరంట్ల వైద్యాధికారిణి డాక్టర్ శృతి మరియు వారి వైద్య సిబ్బంది అంగన్వాడీ సిబ్బంది పాఠశాల ఉపాధ్యాయులు పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రలు వేశారు పాఠశాలకు రాని విద్యార్థులకు 25వ తేదీన తర్వాత మళ్లీ మింగిస్తారని వారు తెలిపారు. మండల పరిధిలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలో ప్రవేట్ పాఠశాలు,ఐటిఐ కాలేజీలు,జూనియర్ కాలేజీలు రెండు నుంచి 19 సంవత్సరాల వయసు గల పిల్లలకు మాత్రలు వేశారు.మండలం పరిధిలోని అన్ని పాఠశాలలో అంగనవాడి స్కూల్లో అంతా కలిపి దాదాపు 13,800 మంది ఉన్నారని, వారిలో మంగళవారం13,300 మందికి మాత్రలు మింగించడంజరిగిందని,పాఠశాలకురాని విద్యార్థులకు 25వ తేదీన మరొకసారి మింగించడం జరుగుతుందని వైద్యాధికారి శృతి తెలిపారు . అలాగేయస్టి గురుకుల పాఠశాల హాస్టల్ నందు ప్రిన్సిపాల్ విజయకుమార్ అధ్యక్షతన హాస్టక్లో బాలికలు 205 మందిలో 187 మంది పిల్లలకు మాత్రలు మింగించారని డాక్టర్ శృతి తెలిపారు. ఈకార్యక్రమంలోపాఠశాలల ఉపాధ్యా యులు విద్యార్థి, విద్యార్థినిలు వైద్యసిబ్బంది పాల్గొన్నారు.



# పారిశుద్ధ్య కార్మికులకు ఆరోగ్య పరీక్షలు



**రాప్తాడు, సెప్టెంబరు 17, మనంన్యూస్:** గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులుఆరోగ్యాలనుకాపాడుకోవాలని ఎంపీడీవో సాల్మన్ రాజు, తెదేపా మండల కార్యదర్శి శ్రీని వాసులు పిలుపు నిచ్చారు. మంగళ వారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో పారిశుద్ధ్య కార్మికులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. ఎంపీడీవో సాల్మన్ రాజు మాట్లాడుతూ పారిశుద్ధ్య కార్మికులు ప్రతిరోజు వీధులు, మురుగు కాలువలు శుభ్రం చేసే పనిలో ఉంటున్నారు. కార్మికులు నిత్యం ఆరోగ్య సూత్రాలు పాటిస్తేనే ఆరోగ్యంగా ఉండేందుకు సాధ్యమవుతుందన్నారు. కార్మికులు అనారోగ్యానికి గురైన వెంటనే ప్రభుత్వ ఆసుపత్రుల్లో చికిత్సలు చేయించుకొని ఆరోగ్యాలు కాపాడుకోవాలని కోరారు. కార్యక్రమంలో రాప్తాడు ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

# సృష్టికర్త విశ్వకర్మ జయంతిని జరుపుకోవడం ఆనందదాయకం...

- ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి



**పుట్టపర్తి సెప్టెంబర్ 17 మనంన్యూస్ :** సృష్టికర్త విశ్వకర్మ జయంతిని జరుపుకోవడం ఆనందదాయకమని పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర పేర్కొన్నారు. విశ్వకర్మ జయంతిని పురస్కరించుకుని మంగళవారం సత్యసాయి జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని స్పందన హాలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే పల్లె సింధూర మాట్లాడుతూ సమాజంలో ఏ వర్గం ఏ వృత్తి నిర్వహించాలి, ఆ వృత్తి వల్ల ప్రజలకు ఎలాంటి ఉపయోగం కలుగుతుందో వేలాది సంవత్సరాల క్రితమే విశ్వకర్మ వాటిని ప్రజలకు తెలియజెప్పడం గొప్ప చరిత్ర అని, విశ్వకర్మ తన కళా ప్రదర్శనతో సర్వ దేవత మూర్తులను సృష్టించాడని, విశ్వకర్మ రూపొందించిన ఆకృతులను నేటికీ మన సమాజం ఉపయోగించడం గర్వకారణంగా ఉందని,సృష్టికర్త బ్రహ్మ అయితే విశ్వకర్మ సమాజాన్ని తయారు చేశారని, అలాంటి విశ్వకర్మ జయంతిని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం ఆనందించదగ్గ విషయమని,అంతకుమునుపు విశ్వకర్మ చిత్రపటానికి ఎమ్మెల్యే పల్లె సింధూరతో పాటు జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్, బీసీ సంక్షేమ శాఖ అధికారి నిర్మల, విశ్వబ్రాహ్మణుల ప్రతినిధులతో కలిసి పూజలు నిర్వహించారు. విశ్వకర్మ సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఢంకనా చారి, గోపాల్ చారి మాట్లాడుతూ విశ్వకర్మ ఆచార్యులు గా జీవనం సాగిస్తున్న ఎంతోమంది పేద కుటుంబాలు నేడు వృత్తులను వదులుకొని వలసలు వెళ్లి కుటుంబాలను పోషించుకోవాల్సిన దుస్థితులు వచ్చాయని,ఇలాంటి కుటుంబాలను ప్రభుత్వం ఆదరించి ఆదుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని, చాలామంది కుటుంబాలు అప్పుల బాధ తో తమ కుటుంబాల్ని పోషించుకోలేక ఎన్నో కుటుంబాలు ఆత్మహత్యలు చేసుకున్నాయని గుర్తు చేశారు. ప్రభుత్వం ఇప్పటికైనా గుర్తించి ఆచార్యులను ఆదుకోవాలని కోరారు. అనంతరం ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి నీ విశ్వకర్మ సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు డంకనాచారి జిల్లా అధ్యక్షులు గోపాలచారి జిల్లా కార్యవర్గ సభ్యులు మురళి నాగభూషణం విశ్వరూప చారి లు ఘనంగా సన్మానించి సత్కరించారు.

# నులిపురుగులు నిర్మూలనపై విద్యార్థులకు అవగాహన సదస్సు



**సోమందేపల్లి టౌన్ సెప్టెంబర్ 17 మనంన్యూస్ :** జాతీయ నూలి పురుగుల నిర్మూలన దినోత్సవ సందర్భంగా మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ఉన్న ప్రభుత్వ మరియు ప్రైవేట్ పాఠశాలల్లో విద్యార్థిని విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రను సిబ్బంది వేయడం జరిగింది. ఇందులో భాగంగా మండల వైద్యాధికారి డాక్టర్ ఓంకార్ కేజీబీవీ పాఠశాలలో విద్యార్థులకు నులిపురుగుల నిర్మూలనపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా నూ లి పురుగులు ఎలా వ్యాప్తి చెందుతాయి, నులి పురుగుల నివారణకు తీసుకోవలసినజాగ్రత్తలు, నులిపురుగుల వలన కలిగే నష్టాలను గురించి విద్యార్థులకు తెలియజేశారు. రక్తహీనత, పోషకాహార లోపం, కడుపునొప్పి, వాంతులు, విరోచనాలు, ఆకలి మందగించడం, బరువు తగ్గడం, నీరసంగా ఉండడం, శ్వాస సరిగా తీసుకోకపోవడం వంటి సమస్యలు వచ్చే అవకాశం ఉందని తెలియజేశారు. అలాగే చేతులను తరచుగా శుభ్రంగా కడుక్కోవాలని, గోళ్లను కూడా కత్తిరించుకోవాలని, బహిర్ భూమికి చెప్పులు లేకుండా వెళ్లకూడదని తెలియజేశారు. అనంతరం వంటగదిని వండిన ఆహారాన్ని పరిశీలించారు. కార్యక్రమంలో ఆరోగ్య పర్యవేక్షకులు రవీంద్ర, రత్నమ్మ, శిరీష, ఏఎన్ఎం రాజీ మనీ, ఎస్ ఓ అనిత, ఆశా కార్యకర్తలు భారతి, గంగ రత్న పాల్గొన్నారు.

# 300 మందికి అన్నదానం కార్యక్రమం



**పామిడి సెప్టెంబర్ 17 మనంన్యూస్:** స్థానిక మండల పరిధిలోని భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర దామోదర్ మోడీ జన్మదిన సందర్భంగా పామిడి ప్రభుత్వ సామాజిక వైద్యశాల నందు రోగులకు సుమారు 300 మందికి అన్నదానం కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న అనంతపూర్ జిల్లా ప్రధాన కార్యదర్శి సింగంశెట్టి విశ్వనాథ్ మాట్లాడుతూ ఇలాంటి జన్మదిన వేడుకలు శతాధివేడుకలుజరుపుకోవాలనిఆయు ఆరోగ్యాలతో ఉండాలని శుభాకాంక్షలు తెలిపారు, ఈ కార్యక్రమానికి ఎస్టీ మూరార్చ జిల్లా అధ్యక్షులు చౌహాన్ రంజిత్ నాయక్ యు మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు రాజశేఖర్ గౌడ్ ఓబిసి మోర్చా జిల్లా ఉపాధ్యక్షురాలు పూజారి లక్ష్మీదేవి. మండల అధ్యక్షులు చౌహాన్అంజినాయక్ ఉపాధ్యక్షులు మల్లికార్జున ఆచారి. పామిడి యుమూర్చా మండల అధ్యక్షులు విష్ణుకాంత్ఆర్ఎస్ఎస్కార్యకర్తలుశ్రీనివాసరావు.పత్రాశ్రీనివాసులు. చినరాయుడుసంజీవ.రామ్నరేష్నక్క సురేష్. పి సురేష్ జనసేనమండల అధ్యక్షులు ధనుంజయఅనిల్మురళిహాస్పటల్ సిబ్బంది డాక్టర్శివ కార్తీక్ రెడ్డి. కూటమి నాయకులుపాల్గొనినరేంద్రమోడీకి జన్మదిన శుభాకాంక్షలు తెలపడం జరిగింది




కళ్యాణదుర్గం సెప్టెంబర్ 17 మనంన్యూస్ :
జాతీయ నులి పురుగుల నిర్మూలన కార్యక్రమాన్ని స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ మల్లికార్జున ఆధ్వర్యంలో అల్బెండోజల్ టాబ్లెట్లను విద్యార్థిని విద్యార్థులకు అందజెశారు ఈ సందర్బంగా ప్రిన్సిపాల్ మల్లికార్జున మాటాడుతు కడుపులో నులి పురుగులు ఉన్నట్టు అయితే ప్రతి విద్యార్థి వీధిగా ఆల్బండోజోల్ టాబ్లెట్ లను తప్పనిసరిగా వేసుకోవాలి అని అన్నారు

## భారతీయ జనతా పార్టీ సేవా సప్తాహం



**పుట్టపర్తి సెప్టెంబర్ 17 మనంన్యూస్ :** పుట్టపర్తి, భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఈ రోజు భారత ప్రధాని నరేంద్ర మోదీ 74వ జన్మదిన వేడుకలు ఘనంగా కనపడవా పార్టీలో నిర్వహించారు. హనుమాన్ సర్కిల్ నందుకేక్ కోసి ప్రజలకు పండ్లు పంచారు. పిదప హనుమాన్ దేవాలయంలో నరేంద్ర మోదీ ఆయురారోగ్యాలతో ఉండాలంటూ భారత ప్రధాని నరేంద్ర మోడీపేరుమీదఅర్చన చేయించారు. నరేంద్ర మోడీ ప్రభుత్వం ప్రవేశపెడు తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై ఎమ్మార్పీఎస్ నాయకులు నర్సింలు రవికుమార్ బిజెపి నాయకులు కండువా కప్పి పార్టీలకు ఆహ్వానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా సభ్యత్వ కన్వీనర్ రమణమూర్తి, రాష్ట్ర కల్లుగీత ఫెడరేషన్ కన్వీనర్ తలమర్ల హరికృష్ణ గౌడ్, జిల్లా ఉపాధ్యక్షుడు కొండమరాజు, జిల్లా మీడియా కన్వీనర్ జ్యోతి ప్రసాద్ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ సునీల్ వైట్ల జిల్లా ధార్మిక సెల్ కన్వీనర్ బాలగంగాధర్, జిల్లా కోశాధికారి సురేంద్ర బాబు జిల్లా యస్ సి మోర్చా కార్యదర్శి గంగిశెట్టీ పట్టణ అధ్యక్షులు సోకే రామాంజనేయులు, నారాయణ నారాయణ స్వామి, సత్యమయ్య,బుక్కపట్నం అధ్యక్షులు చన్నప్ప తదితర నాయకులు పాల్గొన్నారు.

## జిల్లా ఎస్పీని కలిసిన కదిరి డిఎస్పి




**పుట్టపర్తి సెప్టెంబర్ 17 మనంన్యూస్:** శ్రీ సత్య సాయి జిల్లా ఎస్పీని కదిరి డిఎస్పి మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. కదిరి సబ్ డివిజన్ నూతనడిఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన శివన్నారాయణ స్వామి జిల్లా పోలీస్ కార్యాలయంలోని ఎస్పీ చాంబర్లో జిల్లా ఎస్పీ శ్రీమతి వి.రత్న ని కలిసి పూల మొక్కను అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ సబ్ డివి జన్పరిధిలోశాంతిభద్రతలకుఎటువంటి విఘాతంగా కలగకుండా చర్యలు చే పట్టాలని,అసాంఘికకార్యకలాపాలుకుఅడ్డుకట్టవేయాలనిఎస్పీ ఆదేశించారు.

## నేషనల్ డి వార్మింగ్ డే

నులి పురుగులను నులిమెద్దాం పిల్లలను ఆరోగ్యవంతంగా ఉంచుదాం

**పామిడి సెప్టెంబర్ 17 మనంన్యూస్ :** స్థానిక మండల పరిధిలోని నేషనల్ డి వార్మింగ్ డే సందర్భంగా జిల్లా ఇమ్యునైజేషన్ ఆఫీసర్ ఐనటువంటి డాక్టర్ యుగంధర్ విసిట్ చేశారు, జాతీయ నులి పురుగుల నిర్మూలన కార్యక్రమాన్ని స్థానిక ప్రభుత్వ మోడల్ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ అరుణకుమారి ఆధ్వర్యంలో అల్బెండోజల్ టాబ్లెట్ లను విద్యార్థిని విద్యార్థులకు అందజెశారు, ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ అరుణ మాట్లాడుతు కడుపులో నులి పురుగులు ఉన్నట్టు అయితే ప్రతి విద్యార్థి వీధిగా ఆల్బెండోజోల్ టాబ్లెట్ లను తప్పని సరిగా వేసుకోవాలి అని అన్నారు,నేషనల్ డి వార్మింగ్ డే సందర్భంగా జిల్లా ఇమ్యునైజేషన్ ఆఫీసర్ గారైనటువంటి డాక్టర్ యుగంధర్ విసిట్ చేసినాడు. అయితే ఈ ప్రోగ్రాంలో భాగంగా మొత్తం స్కూల్ పిల్లలకు నులిపురుగులు ఎలా వ్యాప్తి చెందుతాయి, దాని వలన నష్టాలు గురించి పిల్లలకు సవివరంగ వివరించాడు . ఈ కార్యక్రమం నందు డాక్టర్ యుగంధర్ తో పాటు ప్రిన్సిపాల్ మేడం అరుణ సూపర్వైజర్ శ్రీరామ్ రెడ్డి అలాగే మెయిల్ హెల్త్ అసిస్టెంట్ చంద్రశేఖర్‌రెడ్డి ఆశా వర్కర్స్ స్కూల్ టీచర్లు అందరూ పాల్గొన్నారు.



# జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం



**బుక్కరాయసముద్రం సెప్టెంబర్ 17, మమంన్యూస్ :** బుక్కరాయసముద్రం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ఉన్న అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, రెసిడెన్షియల్ పాఠశాలలు, జూనియర్ కళాశాలలు, పాలిటెక్నిక్ కళాశాల , నర్సింగ్ కళాశాల అంగన్ వాడి కేంద్రాల యందు 1 సం,నుండి 19 సం,ల పిల్లలందరికీ ఆల్బెండజోల్ 400 మి. గ్రా టాబ్లెట్స్ వేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా కేజీబీవీ పాఠశాల నందు ముఖ్య అతిథులుగా ,ఈఓఆర్డి దామోదరమ్మ,ఎంఈఓ నవీద పాఠశాల ప్రిన్సిపాల్ నాగవేణి, పాల్గొని నులిపురుగుల నివారణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అలాగే బుక్కరాయసముద్రం హై స్కూల్ ప్రాథమిక పాఠశాల నందు సర్పంచ్ పార్వతి , సిహెచ్ఓ మోహన్ రావు పాల్గొని కార్యక్ర మాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా సిహెచ్ఓ మోహన్ రావు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ వారానికి ఒక సారి గోర్లను కత్తిరించుకోవాలి . పరిసరాల పరిశుభ్రత పాటించాలి అలాగే భోజనానికి ముందు మరియు మలవిసర్జన తరువాత చేతులు శుభ్రంగా కడుక్కోవాలి. ముఖ్యంగా మహిళలు వంట చేయుటకు ముందు వడ్డించునప్పుడు చేతులు పరిశుభ్రత పాటించాలి మరియు ఆరు నెలలకు ఒక సారి ఆల్బెండజోల్ మాత్రలు వేసుకోవాలి అని తెలిపారు. నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా బుక్కరాయ సముద్రం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో 10202 మంది 1సం నుండి 19 సం,ల పిల్లలకుగాను 9826 మంది పిల్లలకు ఆల్బెండజోల్ టాబ్లెట్స్ వేయడమైనది. 96.3 శాతం ఉత్తీర్ణత సాధించడమైనది. ఈరోజు పాఠశాలకు రాని విద్యార్థులకు మాప్ అప్ రోజున 25వ తేది ఆల్బెండజోల్ టాబ్లెట్స్ వేయబడును. ఈ కార్యక్రమంలో పిహెచ్ఎన్ చెన్నమ్మ సూపర్వైజర్స్ సత్య నారాయణ శాస్త్రి,ఈశ్వరమ్మ,పాఠశాల ఉపాధ్యాయులు ఏఎన్ఎం ఆదినారా యణమ్మ, అంజనమ్మ, లక్ష్మి, ఎమ్మెల్ హెచ్ పి జయంతి, అంగన్ వాడి కార్యకర్తలు,ఆశా కార్యకర్తలు లక్ష్మి, సునీత, ప్రసన్న తదితరులు పాల్గొన్నారు

# శ్రీ మారెమ్మ దేవి ఆలయ అన్నదానానికి విరాళం

– పరిగి మండలం...హేమావతి, రాము దంపతులు

**గోరంట్ల సెప్టెంబర్ 17 మనం న్యూస్ :** గోరంట్ల మేజర్ పంచాయతీ పరిధిలోని గుమ్మయ్యగారిపల్లిలో వెలసి ఉన్న శ్రీ మారెమ్మ దేవి ఆలయంలో శ్రీ మారెమ్మ దేవి ట్రస్ట్ చైర్మన్ దేవి రాజు స్వామి, ఆలయ కమిటీ ఆధ్వర్యంలో దేవాలయంలో మంగళవారం పురస్కరించుకొని శ్రీ మారెమ్మ దేవికి అభిషేకం గోమాతకు పూజ, మహా మంగళహారతి కార్యక్రమం నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమంలో పాల్గొన్న భక్తులకు పరిగి మండలానికి చెందిన కె .హేమావతి,కె. రాము దంపతులు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అలాగే తమ వంతుగా శ్రీ మారెమ్మ దేవాలయంఅన్నదానమునకు10,116 రూపాయలను దేవిరాజు స్వామికి అంద జేశారు. అనంతరంఆలయకమిటీసభ్యులు విరాళదాతలను పూలమాలలతో సత్కరించి, శాలువలతో ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# పరిసరాలు పరిశుభ్రతతోనే ఆరోగ్యం

**రాప్తాడు, సెప్టెంబర్ 17, మనంన్యూస్ :** ప్రజలందరూ పరిశుభ్రత పాటిస్తేనే నిండు ఆరోగ్యంగా ఉండేందుకు సాధ్యమవుతుందని డి డబ్ల్యు ఎం ఏ అదనపు ప్రాజెక్టు డైరెక్టర్ సుధాకర్ రెడ్డి, ఎంపీడీవో సాల్మన్ రాజు, తెదేపా కన్వీనర్ కొండప్ప, రాప్తాడు సర్పంచ్ తిరుపాలు పిలుపు నిచ్చారు. రాప్తాడు మండల కేంద్రంలో ఎంపీడీవోసాల్మన్ ఆధ్వర్యంలో మంగళవారం స్వచ్ఛతా హి సేవ 2024 కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో కలిసి పరిసరాల పరిశుభ్రత దాని ప్రాధాన్యత, మరుగుదొడ్ల యొక్క ఆవశ్యకత, పర్యావరణ పరిరక్షణ తదితర నినాదాలు చేస్తూ మండల కేంద్రమైన రాప్తాడులో ర్యాలీ నిర్వహించారు. అనంతరం స్థానిక ఎంపీడీవో కార్యాలయం, ప్రభుత్వ వైద్యశాల, పలు పాఠశాలల్లో తదితర ప్రాంతాల్లో పరిసరాలను పరిశుభ్రం చేశారు. మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలలో స్వచ్ఛత హి సేవ కార్యక్రమాన్ని స్థానిక ప్రజాప్రతినిధుల ఆధ్వర్యంలో సచివాలయ సిబ్బంది



ప్రారంభించారు. ఈ కార్యక్రమం సెప్టెంబర్ 17 నుండి జాతిపిత మహాత్మ గాంధీ జన్మదినం అక్టోబర్ 2 వరకు జరుగుతాయి అని తెలిపారు. అనంతరం పాఠశాల ఆవరణంలో పొడి చెత్త తడి చెత్తపై విద్యార్థులకు అధికారులు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏపీ.డి పి .అనురాధ, ఎం .ఈ.వో ఈ మల్లికార్జున, ఈ.వో.ఆర్.డి టి .నరసింహారెడ్డి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెచ్.ఎం, ఉపాధ్యాయులు, పంచాయతీ కార్యదర్శులు, ఏఎన్ఎం, మహిళా పోలీస్, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛతా హి సేవా పారిశుధ్యంపై అవగాహన కార్యక్రమం





**పామిడి సెప్టెంబర్ 17 మనంన్యూస్ :** స్థానిక మండల పంచాయితీ పరిదిలోని జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మండల పరిధిలో ఈ నెల 17 నుంచి అక్టోబర్ 1వ తేదీ వరకూ స్వచ్చుతా హి సేవా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఈఓఆర్డి శశికళ తెలిపారు. మంగళవారం స్థానిక మండల పంచాయితీ సెక్రటరీ ఆధ్వర్యంలో స్వచ్ఛత హీ సేవా కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో భాగంగా టీసీ ఉన్నత పాఠశాల వద్దనుండి విద్యార్థినులు ఉపాధ్యాయు లతో,అలాగే మండల ఎన్డీఏ కూటమి నాయకులు కలిసి పట్టణంలో ర్యాలీ నిర్వహించి, ఎద్దుల పల్లి సర్కిల్ లో మానవ హారంగా ఏర్పడి పారిశుధ్యం పై అవగాహన వివరంగా తెలియజేశారు. తదనంతరం పంచాయితీ కార్యాలయంలో పారిశుద్ధ్య కార్మికుల యొక్క హెల్త్ చెకప్‌లు తడి చెత్త పొడి చెత్త వేరు చేయు విధానము పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈసందర్బంగా ఈఓఆర్డి శశికళ మాట్లాడుతూ స్వభావ్ స్వచ్ఛత సంస్కార్ స్వచ్ఛత నినాదంతో స్వచ్ఛతా హి సేవా కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు, స్వచ్ఛతా హి సేవా కార్యక్రమాల్లో భాగంగా మంగళవారం 17న ప్రారంభమై 18 నుంచి అక్టోబర్ 1వ తేదీ వరకూ పలు కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని,స్వచ్ఛతా హి భగీదరిలో భాగంగా తల్లి పేరుతో ఒక మొక్క నాటడం, మెప్మా, డ్వాక్రా, స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో స్థానిక స్వచ్ఛతా కార్యక్రమాలపై అవగాహనా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. విద్యుత్, నీరు ఆదా, ప్లాస్టిక్ నిరోధం, తాగునీరు క్లోరినేషన్ చేయడం, ఆరోగ్యకరమైన జీవితం, తదితర అంశాలపై అవగాహన కలిగించనున్నట్లు తెలిపారు. మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ ప్రభాకర్ మాట్లాడుతూ అన్ని విద్యాసంస్థల్లో స్వచ్ఛతా ప్రతిజ్ఞ చేయించడం, ర్యాలీలు, మానవహారం నిర్వహించడం కార్యక్రమాలు జరుగు తాయని అన్నారు,ఆతరువాత వాక్సినేషన్ డ్రైవ్,నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి నాయకులు కార్యకర్తలు గ్రామ పంచాయతీ సిబ్బంది, సచివాలయ సిబ్బంది, పాఠశాల విద్యార్థులు , ప్రజా ప్రతినిధులు, పారిశుధ్య సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా బండారు బాలాజీ జన్మదిన వేడుకలు



**హిందూపురం టౌన్ సెప్టెంబర్ 17 మనం న్యూస్ :** హిందూపురం పట్టణంలోని నందమూరి బాలకృష్ణ ఫ్యాన్స్ అధ్యక్షుడు బండారు బాలాజీ జన్మదిన వేడుకలను సప్తగిరి లాడ్జ్ నందు నందమూరి అభిమానులు తెలుగుదేశం పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో పాల్గొన్నటువంటి పీఏ బాలాజీ మాట్లాడుతూ బండారు బాలాజీ నందమూరి బాలకృష్ణ ఫ్యాన్స్ అధ్యక్షుడిగా 45 సంవత్సరాలుగా హిందూపూర్ పట్టణంలోకొనసాగుతున్నారంటూఇలాంటిజన్మదినవేడుకలుఎన్నో జరుపుకోవాలని అన్నారు.అలాగే ఫ్యాన్స్ ఉపాధ్యక్షుడు హెచ్ ఎన్ రాము మాట్లాడుతూ 65 జన్మదినవేడుకలుమాబాలాజీఅన్నమరెన్నోజన్మదినజరుపుకోవాలని కోరుకుంటున్నాను అన్నారు. కార్యక్రమంలో నందమూరి బాలకృష్ణ వ్యక్తిగత కార్యదర్శి బాలాజీ పట్టణ అధ్యక్షులు డి రమేష్ ఎన్.బి.కె ఫ్యాన్స్ హెచ్ ఎన్ రాము నారాయణస్వామి గంగిరెడ్డి ఆది రాజు దివాకర్ నాగేంద్ర సూరి పాల్గొన్నారు

## డాక్టర్ అవార్డు గ్రహీత దేవిరాజ్ స్వామికి సన్మానం



**గోరంట్ల సెప్టెంబర్ 17 మనంన్యూస్** : గోరంట్ల మేజర్ పంచాయతీ పరిధిలో ఉన్న గుమ్మయ్య గారి పల్లెలో వెలసి ఉన్న శ్రీ మారెమ్మ దేవి ఆలయం సేవా ట్రస్ట్ చైర్మన్ దేవి రాజస్వామికి డాక్టర్ అవార్డు వచ్చిన సందర్భంగా గోరంట్ల చౌడేశ్వరి కాలనీ చెందిన యువకులు శ్రీ మారెమ్మ దేవి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం డాక్టర్ అవార్డు గ్రహీత దేవి రాజ్ స్వామిని శాలువా పూలమాలతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలోశ్రీ సత్య సాయి జిల్లా యువ మోర్చా అధ్యక్షుడు జిల్లా ప్రధానా కార్యదర్శి బాల గోపాలుడు, జిల్లా కార్యదర్శి కచర్ల హరీష్, మండల అధ్యక్షుడ ఆంజనేయులు, వెంకీ బజంత్రీ ,శంకర ,అనిల్, సురేష్ ,తదితరులు పాల్గొన్నారు.

## తులసిమాల పూలఅలంకరణలో శ్రీ ద్యామలాంభదేవి దర్శనం



**అమరాపురం,సెప్టెంబర్17,మనంన్యూస్:** కుంచిటివక్కలిగల సముదాయం నకు చెందిన వారి ఇలవేల్పు, ఆరాధ్య దేవత అయిన కర్నాటకలోని చిత్రదుర్గ జిల్లా హిరేగుంటునూరు శ్రీ ద్యామలాంభదేవి మంగళ వారం తులసిమాల, వివిధపూలలతో భక్తులకు ప్రత్యేక దర్శనమిచ్చింది. ఉదయం వివిధ అభిషేకములు జరిపి కుంకుమార్చన, ప్రత్యేకఅలంకరణచేసి మహమంగళ హారతి, తీర్థప్రసాదం వినియోగించారు. ఈ ప్రాంత భక్తులేకాక ఆంధ్రప్రదేశ్ తదితర ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో పాల్గొన్నారు. దేవాలయం కమిటీ సేవా ట్రస్టు ఆధ్వర్యంలో భక్తులకు అన్న దాసోహం నిర్వహించారు.

## శ్రీ అనంత పద్మనాభ స్వామి వారి వ్రతం

– ప్రముఖ ఆగమ ప్రవీణులు నరసింహభట్టర్



**అమరాపురం, సెప్టెంబర్ 17, మనంన్యూస్:** మండలకేంద్రమైన అనరాపురంలో వివిధ ప్రధాన దేవాలయాల ప్రధాన అర్చకులు హరీష్, నరేష్ ల స్వగృహంలో శ్రీ అనంత పద్మనాభం స్వామి వారి వ్రతంను ఆచరించినట్లు ప్రముఖ ఆగమ ప్రవీణులు ఎన్. నరసింహభట్టర్తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ నివాసంలో భక్తి శ్రద్దలతో శ్రీ అనంత పద్మనాభ స్వామి వారి వ్రతం ఆచరించి ప్రత్యేక పూజలు నిర్వహించి మహా మంగళ హారతి తీర్థ ప్రసాద వినియోగం గావించినట్లు వారు వివరించారు. అనంతరంభక్తులకుపంచామృతంఅన్నప్రసాదంచేపట్టినట్లు స్వామీజీ తెలిపారు.

# ప్రతి మనిషికి ఉద్యోగమే జీవిత ఆశయం...

ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి – 161 మందికి కాను 110 మందికి నియామక పత్రాలు అందజేత – మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి



**పుట్టపర్తి సెప్టెంబర్ 17 మనం న్యూస్ :** ప్రతి మనిషికి ఉద్యోగమే జీవిత ఆశయమని పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి అన్నారు. పుట్టపర్తి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం అమర రాజా కంపెనీ జాబ్ మేళా కార్యక్రమం నిర్వహించారు.ఈ జాబ్ మేళా కార్యక్రమంలో ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూప్రపంచ దిగ్గజ కంపెనీల్లో అమర రాజా కంపెనీ ఒకటిగా నిలిచిందని,గ్రామాల్లో ఉన్న నిరుద్యోగ యువతీ యువకుల ప్రతిభను వెలికితీసి వారికి కంపెనీ లో ఉద్యోగం కల్పించి ఉపాధి చూపుతున్న కంపెనీ యాజమాన్యానికి, ప్రతినిధులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ప్రతి నిరుద్యోగ యువతీ యువకులు ఈలాంటి ఉద్యోగ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని ఆమె పిలుపునిచ్చారు. మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ పుట్టపర్తి నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న నిరుద్యోగులకు మంచి ఉద్యోగాలు కల్పించడానికి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి కంపెనీ యాజమాన్యంతో మాట్లాడి ప్రత్యేక చొరవ తీసుకొని ఈరోజు 161 మందికి కాను 110 మందికి ఉద్యోగ అవకాశాలను కల్పించినట్లు తెలిపారు. నిరుద్యోగ యువతీ యువకులకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉపాధి కలించాలనే ఉద్దేశ్యంతో వెనుకబడిన ప్రాంతాల్లో పరిశ్రమల ఏర్పాటుకు ప్రత్యేక దృష్టి సాధించారని తెలిపారు. గత ప్రభుత్వం లో నిరుద్యోగులకు ఒక్క ఉద్యోగం ఇచ్చిన చరిత్ర లేదన్నారు. వైసిపి అధినేత జగన్ కు నిరుద్యోగుల శాపం తగలడం వల్లే ప్రజలు శాశ్వతంగా ఇంటికి ఇప్పటికే పంపారని గుర్తు చేశారు. భవిష్యత్ లో ఆంధ్రప్రదేశ్ పరిశ్రమల హబ్గా తయారవుతుందన్నారు. ఈ ప్రభుత్వంలో ఐదేళ్లలో 20లక్షల మందికి ఉద్యోగాలు కలించడమే ధ్యేయంగా పనిచేస్తుందని అన్నారు. ఈ ఉద్యోగాలకు ఎంపికైన ప్రతి ఒక్కరూ తమ వృత్తిలో నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలని పేర్కొన్నారు. భవిష్యత్ లో మంచి వేతనం తో పాటు ఆయా కంపెనిలో పదోన్నతి పొంది కుటుంబానికి, గ్రామానికి మంచి పేరు తెచ్చుకోవాలని వారికి సూచించారు.పుట్టపర్తి నియోజవర్గం నుంచి జారీ గా తరలి వచ్చిన నిరుద్యోగులకు ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ఆధ్వర్యంలో భోజన వసతి కల్పించారు.ఎంపికైన110మందియువతీ యువకులకు అమర రాజా బ్యాటరీ కంపెనీ ప్రతినిధులు కళ్యాణ్, చిట్టి బాబు, ఎపిడి కంపెనీ ప్రతినిది చంద్రశేఖర్లు ఇచ్చిన కంపెనీ నియామక పత్రాలు మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ కన్వీనర్ రామాంజ నేయులు ,పుడా మాజీ చైర్మన్ సుధాకర్ నాయుడు, టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి సామకోటి ఆదినారాయణ పాల్గొన్నారు.



## స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ హిందూపురం కోసం : పురంలో స్వచ్ఛభారత్ స్వచ్ఛ ఆంధ్ర నినాదం






**హిందూపురం టౌన్ సెప్టెంబర్ 17 మనంన్యూస్ :** ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నేతృతంలో స్వచ్ఛభారత్ కార్యక్రమం ఏర్పాటు చేసి 10 సంవత్సరాలు అవుతున్న సందర్భంగా స్వచ్ఛత హి సేవ 2024 కార్యక్రమాన్ని శాసనసభ్యులు నంద మూరి బాలకృష్ణ ఆదేశాల మేరకు ఏర్పాటు చేయడం జరిగింది. వారం రోజులపాటు జరిగే ఈ కార్యక్రమం మంగళవారం మున్సిపల్ కార్యాల యం నుండి ప్రారంభించారు. మున్సిపల్ సిబ్బంది కౌన్సిలర్లు విద్యార్థులతో మున్సిపల్ కార్యాలయం నుండి బైపాస్ రోడ్డు మీదుగా ఎంజీఎం హైస్కూల్ వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం మానవహారంగా ఏర్పడి నరేంద్ర మోడీ జన్మదినం సందర్భంగా చప్పట్లతో శుభాకాంక్షలు తెలిపారు. స్వచ్ఛ భారత్ స్వచ్ఛ ఆంధ్ర హిందూపురం కోసం ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి నాయకులు మాట్లాడుతూ స్వచ్ఛ భారత్ స్వచ్ఛ మిషన్ ద్వారా భారతదేశంలో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో ఆయా ప్రాంతాలలో పారిశుద్ధ్య పనులు మెరుగుపరచుకొని ప్రజల ఆరోగ్యాన్ని సంరక్షించు కోవడం జరిగిందన్నారు. స్వచ్ఛ భారత్ ఒక ఉద్యమంలో సాగి అందరికీ ఆదర్శంగా మిగిలింది అన్నారు. అన్ని వాడల్లో చెత్తాచెదారం తొలగింపు తోపాటు మురికి వాడలలో పెద్ద ఎత్తున శుభ్రపర చుకొని పచ్చదనంతో శుభయమనంగా మార్చడం జరిగిందన్నారు .స్వచ్ఛభారత్ కు 10 సం.రాలు దాటిన ఇంకా అనేక ప్రాంతాల్లో పారిశుద్ధ పనులు మెరిగిపోరుచుకోవడం ప్రజల్లో చైతన్య కలిగిం చుకొని ప్రజారోగ్యం కాపాడుకోవడంతో పాటు ఆయా ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకో వడం ప్రతిఒక్కరి బాధ్యతగా తీసుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షులు డిఈ రమేష్ కుమార్, మున్సిపల్ ఏం ఈ విశ్వనాథం, డి ఇ మోహన్, ఏఈ బాగా నాగేంద్ర ,కౌన్సిలర్లు అంజలి రెడ్డి, సతీష్ కుమార్, రాఘవేంద్ర ,భారతి నాయకులు ఆర్పీలు మహిళా సంఘాలవారు పాల్గొన్నారు.

## కొత్తపల్లిలో రక్షిత మంచినీటి ప్లాంటు ప్రారంభం

**రాప్తాడు, సెప్టెంబర్ 17, మనంన్యూస్:** రాప్తాడు మండలం గాండ్లపర్తి కొత్తపల్లి గ్రామంలో తెదేపా మండల ఇన్చార్జి ధర్మవరపు మురళి ఆధ్వర్యంలో రక్షితమంచినీటి ప్లాంటును ప్రారంభించారు. ధర్మవరపు మురళి మాట్లాడుతూ ఎమ్మెల్యే పరిటాల సునీత ఆదేశాల మేరకు పరిటాల రవీంద్ర మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గ్రామంలో రక్షత మంచి నీటి ప్లాంటును ప్రారంభించామన్నారు.స్థానికప్రజలుమంచినీటినిఅందుబాటులోకితీసుకువచ్చి ఆరోగ్యాలను కాపాడుకోవాలనికోరారు.రాబోయేరోజుల్లోమరిన్ని రక్షిత మంచినీటి ప్లాంట్లను ప్రారంభిస్తామన్నారు. కార్యక్రమంలో కన్వీనర్ కొండప్ప ,హంపాపురం జయప్ప ,బొమ్మపర్తి శీన, కొత్తపల్లి నారాయణస్వామి స్థానికులు పాల్గొన్నారు.




## చికిత్స కోసం ఆర్థిక సాయం

**రాప్తాడు, సెప్టెంబర్ 17, మనంన్యూస్:** రాప్తాడు గ్రామ నివాసి మందల నారాయణస్వామికి రాప్తాడు గ్రామ నివాసి ఎస్ జె ఆర్ కన్స్ట్రక్షన్ అధినేత సాకే జయరాముడు రూ. 10,000 ఆర్థిక సాయం పంపిణీ చేశారు. జయరాముడు మాట్లాడుతూ నారాయణస్వామి అనారోగ్యానికి గురయ్యాడు అన్నారు. చికిత్స కోసం తమవంతు ఆర్థిక సాయం అందించామన్నారు. దాతలు స్పందించి అనారోగ్యానికి గురైన నారాయణస్వామికి ఆర్థిక సాయం అందించి ఆదుకోవాలని కోరారు. కార్యక్రమంలో రాప్తాడు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# అంతరాష్ట్ర దొంగ అరెస్ట్

- 40 గ్రాముల బంగారం, 27 వేల, నగదు స్వాధీనం
- ఉరవకొండ రూరల్ సీఐ ప్రవీణ్ కుమార్ ఎస్ఐ శివ



**బెలుగుప్ప సెప్టెంబర్ 18 మనంన్యూస్ :** అంతర్రాష్ట్ర దొంగ అయినా పరశురాముడు  ను ఈరోజు గుండ్లపల్లి క్రాసింగ్ వద్ద అరెస్టు చేసినట్లు ఉరవకొండ రూరల్ సీఐ ప్రవీణ్ కుమార్ మరియు బెలుగుప్ప ఎస్సై శివలు తెలిపారు. వారు తెలిపిన వివరాలు మేరకు కర్ణాటక రాష్ట్రం రాణి బెన్నూరు గ్రామానికి చెందిన పరుశురాం తండ్రి వసంతప్ప ఇతను గతంలో చాలా దొంగతనాలు చేసి గత జనవరి నుండి జూన్ వరకు జైలు శిక్ష అనుభవించి బయటికి వచ్చారని  సిఐ ప్రవీణ్ కుమార్ తెలిపారు. జూన్ నెలలో బెలుగుప్ప మండలం గుండ్లపల్లి గ్రామంలో  దొంగతనాన్ని చేశాడని ఆయన తెలిపారు. అదేవిధంగా ఇతను బెలుగుప్ప, గుండ్లపల్లి ,ఉరవకొండ కర్నూలు జిల్లాలోని ఆలూరు తదితర పట్టణాల్లో దొంగతనాలు చేశారని ఆయన తెలిపారు. జూన్ నెలలో జైలు నుండి విడుదలైన ఇతను మరల దొంగతనాలు చేయడం ప్రారంభించారని ఆయన పేర్కొన్నారు. తమ సిబ్బంది అయినా ఎస్ఐ శివ ముక్కన్న తదితరులు వాహనాల్లో తనిఖీలు చేస్తుండగా నిందితుడు పరమేశ్వర్ వీరిని చూసి పరిగెత్తడం జరిగింది.వారు వెంబడించి నిందితున్ని పట్టుకోన్నారాన్నారు. నిందుతున్న అరెస్ట్ చేసి 40 గ్రాముల బంగారాన్ని 27 వేల నగదును స్వాధీనం చేసుకున్నట్లు సీఐ ప్రవీణ్ కుమార్ తెలిపారు.

# భద్రాద్రి రాముని సేవలో దేవా నరేష్




**అనంతపురం, సెప్టెంబర్ 17, మనంన్యూస్ :** భద్రాచలంలో కొలువైన భద్రాద్రి శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయాన్ని దేవా ట్రస్ట్ చైర్మన్ దేవా నరేష్ తన ఇంటి దైవమైన భద్రాద్రి రామున్ని మంగళవారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా అమెరికాలో భద్రాద్రి రామయ్య ఆలయ నిర్మాణ ధర్మకర్త అర్చక పద్మనాభచార్యులు ఆహ్వానం మేరకు శ్రీరామ టెంపుల్ ఆఫ్ యూఎస్ఏ ప్రపంచ శాంతికి సంపూర్ణ ఖగోళ యాత్ర దిగ్విజయ మహెూత్సవం పూర్తి చేసుకుని చివరి ఘట్టమైన భద్రాచలంలో శ్రీరాముల కళ్యాణంఉత్సవంలోదేవా నరేష్ పాల్గొన్నారు. ఈ కళ్యాణ ఉత్సవానికి హాజరైన భక్తులకు అన్నప్రసాద విస్తరణ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో దేవనరేష్మిత్రబృందం అమర్ నాథ్, నేషనల్ హ్యూమన్ రైట్స్ ఫోర్స్ జాతీయ కోఆర్డినేటర్ ఎంబి మహేష్ బాబు, విశ్రాంతి ఉద్యోగుల రాష్ట్ర అధ్యక్షులు కే.నాగప్ప,గోపాల్,యువజనరాష్ట్రఅధ్యక్షులు మంజునాథ్, జగన్ పాల్గొన్నారు.



# స్వచ్ఛతాహి సేవ

స్వభావ్ స్వచ్ఛత -సంస్కార్ స్వచ్ఛత



**అమడగూరు సెప్టెంబర్ 17 మనంన్యూస్ :** మండల కేంద్రంలోని స్థానిక బస్టాండ్ ప్రాంతంలో మంగళవారం నాడు స్వభావ్ స్వచ్ఛత- సంస్కార్ స్వచ్ఛత కార్యక్రమాన్ని నిర్వహించారు. బస్టాండ్ ప్రాంతంలో విద్యార్థులు మానవహారంగా ఏర్పడి స్వచ్ఛత మన బాధ్యత అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మునియప్ప మాట్లాడుతూ చిన్న, పెద్ద, విద్యార్థులు, స్వచ్ఛంద సంస్థలు అంతా ఈ కార్యక్రమంలో పాలుపంచుకోవాలని కేంద్రం ప్రారంభించిన స్వచ్ఛభారత్ స్ఫూర్తిని మరింత ముందుకు తీసుకెళ్లడంలో ఈ కార్యక్రమం ఎంతో దోహదం చేస్తుందని ఈ కార్యక్రమం సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2 వరకు జరుగుతాయని మహాత్మా గాంధీకి ఘనమైన నివాళి అర్పించేందుకు స్వచ్ఛ తాహి సేవ కార్యక్రమం గొప్ప అవకాశం అని అన్నారు. ప్రజలందరూ తమ తమ చుట్టుపక్కల ఎంతో పరిశుభ్రంగా ఉంచుకోవాలని స్వచ్ఛతకు మారుపేరుగా మన మండలాన్ని తీర్చిదిద్దాలని ఆయన కోరారు. అలాగే హరిత రాయబారులకు మెడికల్ క్యాంపు ఏర్పాటు చేసారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మునియప్ప, ఎంఈఓ జిలాన్ భాష,హెడమాస్టర్ శ్రీధర్ రెడ్డి,పంచాయతీ కార్యదర్శి చంద్ర, సర్పంచ్ షబ్బీర్, ఏఎన్ఎంలు,ఆశా వర్కర్లు, బీజేపీ కార్యవర్గ సభ్యులు శరత్ కుమార్ రెడ్డి, సురేంద్ర రెడ్డి, ఐ రాము,పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా భారతదేశ ప్రధాని నరేంద్ర మోదీ జన్మదిన వేడుకలు



**అమడగూరు సెప్టెంబర్ 17 మనంన్యూస్ :** మండల కేంద్రంలోని స్థానిక బ్యాంక్ సర్కిల్ నందు మంగళవారం నాడు భారతదేశ ప్రధాని నరేంద్ర మోదీ జన్మదిన వేడుకలు మండల బిజెపి నాయకులు ఘనంగా నిర్వహించారు. భారతీయ జనతా పార్టీ సేవా సప్తాహం  కార్యక్రమంలో భాగంగా బిజెపి మండల అధ్యక్షులు ఇందుకూరి సురేందర్ రెడ్డి ఆధ్వర్యంలో మోదీ 74వ జన్మదిన సందర్భంగా కేక్ కట్ చేసి ప్రజలకు పంచిపెట్టారు. బిజెపి రాష్ట్ర ఆర్గానిక్ అధ్యక్షులు శరత్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ నరేంద్ర మోడీ ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మునియప్ప,సర్పంచ్ షబ్బీర్, పంచాయతీ కార్యదర్శి చంద్ర, బిజెపి మండల అధ్యక్షులు ఇందుకూరు సురేందర్ రెడ్డి, బిజెపి రాష్ట్ర ఆర్గానిక్ అధ్యక్షులు శరత్ కుమార్ రెడ్డి, బిజెపి నాయకులు ఐ రాము, సుబ్బిరెడ్డి, గంగులప్ప, తిప్పన్న వెంకటనారాయణ, పురుషోత్తం, విశ్వహిందూ పరిషత్ మండల అధ్యక్షులు సుబ్రమణ్యం తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో పోలీస్ సిబ్బంది కొరత తీర్చండి

ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు  డీజీపీకి విజ్ఞప్తి



**రాయదుర్గం సెప్టెంబర్ 17 మనంన్యూస్ :** అనంతపురం జిల్లాలో వివిధ పోలీస్ స్టేషన్ నందు సిబ్బంది కొరతను తీర్చాలని రాయదుర్గం శాసనసభ్యులు కాలవ శ్రీనివాసులు డీజీపీకి విజ్ఞప్తి చేసారు. మంగళవారం మంగళగిరిలోని పోలీస్ ప్రధాన కార్యాలయంలో డీజీపీ తిరుమలరావు ను ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసారు. ఈ సందర్భంగా డిజిపి తో మాట్లాడుతూ  జిల్లాలో సిబ్బంది కొరత వల్ల పోలీసులు  విపరీతమైన పనిభారాన్ని భరించాల్సి వస్తుందని ఎమ్మెల్యే కాలవ తెలిపారు. ముఖ్యంగా కర్ణాటక సరిహద్దులలో ఉన్న రాయదుర్గం నియోజకవర్గం పరిధిలోని  5 పోలీస్ స్టేషన్‌లలో కానిస్టేబుళ్ల కొరత అధికంగా ఉందన్నారు.  ఫలితంగా సరిహద్దునిగాతో పాటు ఇతర పోలీస్ కార్యక్రమాలకు ఇలా అనేక రకాల కార్యక్రమాల్లో ప్రజలకు పోలీసులు సేవలను అందించడానికి తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయనకు తెలిపారు.  పోలీస్ సిబ్బంది కొరతను తీర్చడానికి తగు చర్యలు తీసుకోవాల్సిందిగా  డిజిపి తిరుమలరావును కోరినట్టు ఓ ప్రకటన ద్వారా తెలిపారు.

# మడకశిరలో పేకాట మట్కా పూర్తిస్థాయిలో అడ్డుకట్టవేయాలి

- ఎవ్వరైన ఎంతటివారైనసరే ఉపేక్షించకండి - ఎమ్మెల్యే ఎంఎస్ రాజు - అసాంఘిక కార్యకలపాలకు పాల్పడితే అలాంటి వారిపై ఉక్కుపాదం మోపండి

**మసకశిర, సెప్టెంబర్ 17,మనంన్యూస్:** మడకశిర నియోజకవర్గంలో పేకాట, మట్కా తదితర జూదాలను పూర్తి స్థాయిలో అడ్డుకట్ట వేయాల్సిందిగా ఎమ్మెల్యే ఎంఎస్ రాజు పోలీసులకు స్పష్టంగా ఆదేశాలు జారిచేసారు. మడకశిర పట్టణంలోని ఆర్ అండ్ బి బంగాల్లో మంగళవారం మడకశిర అర్బన్ సిఐ ఎం. రామారావు, రూరల్ సిఐ ఎ. రాజ్ కుమార్ లతో పాటు సర్కిల్ పరిధిలోని ఎస్ఐ, ఎఎస్ఐ, పోలీస్ సిబ్బందిలతో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రశాంతతకు మారుపేరైన, కర్నాటక సరిహద్దులో ఉన్న మడకశిర నియోజకవర్గంలో పేదలు, కూలీలు, మధ్యతరగతికి చెందిన పలు కుటుంబాలు పేకాట, మట్కా వంటి వ్యసనాలకు అలవాటుపడి తమ జీవితాలతో పాటు కుటుంబాలను సర్వనాశనం చేసుకుంటున్నారని ఆయన తీవ్ర ఆవేదన వ్యక్తం చేసారు. దీనిపై పోలీసులు నిష్టవంతంగా, కఠినంగా వ్యవహరించి పేదలకు జూదాలు నుంచి విముక్తి కల్పించాలన్నారు. సరిహద్దుల్లో గట్టి నిఘా ఉంచాలని,కర్ణాటక మద్యం,పిడీఎస్ రైస్, ఇసుక తదితర వాటి అక్రమాలకు పూర్తి స్థాయిలో అడ్డుకట్ట వేయాలన్నారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడేవారు, ప్రోత్సాహించేవారు ఎంతటి వారైనా సరే రాజీ పడకుండా, ఎలాంటి పరిస్థితుల్లో కూడా ఉపేక్షించకుండా గట్టి చర్యలు తీసుకోవాల్సిందిగా ఎమ్మెల్యే రాజు పోలీసులకు తనదైన శైలిలో తేల్చిచెప్పారు. ఈ కార్యక్రమంలో గుడిబండ ఎస్ఐ మునిప్రతాప్,రొళ్ల ఎస్ఐ రాజశేఖర్, అగళి ఎస్ఐ వీరేష్,అమరాపురం ఎఎస్ఐ రామాంజినేయులు, గుడిబండ ఎఎస్ఐ చంద్రశేఖర్, పోలీస్ సిబ్బంది, రాష్ట్ర కుంచిటి వక్కలిగ సాధికారత కన్వీనర్ వివిఎం పాండురంగప్ప, రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి, రాష్ట్ర రైతు అధికార ప్రతినిధి కెవిఎన్ పల్లి సురేష్, మడకశిర మండల కన్వీనర్ లక్ష్మీనారాయణ, పట్టణ అధ్యక్షుడు వాల్మీకి మనోహర్ తదితరులు, నాయకులు పాల్గొన్నారు.



# శ్రీ వినాయక స్వామికి ప్రత్యేక పూజలు

- మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తిప్పేస్వామి



**మడకశిర, సెప్టెంబర్ 17, మనంన్యూస్:** మడకశిర పట్టణంలో డ్రైవర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శ్రీ వినాయక స్వామి వారికి మంగళవారం స్థానిక మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ఎం.తిప్పేస్వామి ప్రత్యేక పూజలు జరిపించారు. మహామంగళ హారతి తీర్థ ప్రసాదం స్వీకరించారు. తమ ఆహ్వానంమేరకు శ్రీ గణపతి పూజలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే తిప్పేస్వామికి డ్రైవర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శాలువాకప్పి, పూలమాలవేసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో డ్రైవర్లు అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు, డ్రైవర్లు పాల్గొన్నారు.

## పట్టుదలతో క్రీడాకారుల సాధన




**అనంతపురం, సెప్టెంబర్ 17, మనంన్యూస్ :** దులీప్ ట్రోఫీ క్రికెట్ టోర్న మెంట్ నేపథ్యంలో మెరుగైన ఫలితం సాధించేందుకు పట్టుదలతో ఇండియా ఏ,బీ,సీ,డీ టీమ్ క్రీడాకారులు మంగళవారం స్థానిక ఆర్డీటీ స్పోర్ట్స్ విలేజ్‌లో కసరత్తు చేశారు. ఇప్పటికే రెండు రౌండ్ల మ్యాచ్‌లు పూర్తి కాగా ఆఖరి రౌండ్ మ్యాచ్ ఈ నెల 19 నుంచి 22వ తేదీ వరకు నిర్వహించనున్నారు. ఇందులో భాగంగానే తిలక్ వర్మ, శివందుబే, తనూష్ కోటియన్, రింకూ సింగ్, రాహుల్ చాహర్‌తో పాటు పలువురు క్రీడాకారులు మైదానంలో తీవ్ర కసరత్తులు చేసిన తర్వాత.. నెట్స్‌లో బ్యాటింగ్, బౌలింగ్ సాధన చేశారు.






## అన్నదమ్ముల మధ్య ఘర్షణ

### కేసు నమోదు చేసిన ఎస్సై సుధాకర్ యాదవ్

**రామగిరి సెప్టెంబర్ 17 మనంన్యూస్ :** రామగిరి మండల పరిధిలోని మాదాపురం గ్రామంలో అన్నదమ్ముల మధ్య ఆస్తి విషయంలో ఘర్షణ జరిగిందని దీనిపై కేసు నమోదు చేసినట్లు రామగిరి ఎస్సై జి.సుధాకర్ యాదవ్ విలేకరుల సమావేశంలో తెలియజేశారు. ఎస్సై తెలిపిన వివరాల మేరకు మాదాపురం గ్రామంలో లక్ష్మీనారాయణ కుమారులు అయిన నరసింహులు మరియు సుధీర్ మధ్య ఆస్తి పంపకాలలో చాలా రోజులుగా గొడవలు ఉన్నాయి.మంగళవారం ఉదయం సుధీర్ తన అన్న అయిన నరసింహులు ను తన వాటా తనకు ఇవ్వమని అడగగా కోపోద్రిక్తుడైన తన అన్న తమ్ముడైన సుదీర్ ను రాయితో తలపై కొట్టగా రక్త గాయం అయింది. సుదీర్ ఇచ్చిన స్టేట్మెంట్ పై కేసు రిజిస్టర్ చేసినట్లు ఎస్సై తెలిపాడు.

## తొండ ముదిరి ఊసరవెల్లిగా...!?

- పత్రికల్లో వరుస కథనాలు భేఖాతర్ ▪ చోద్యం చూసిన జిల్లా కలెక్టర్
- ఒకవైపు పాలకులవృత్తిలతో విద్యాశాఖ విచారణ తుష్
- నగర ప్రముఖ వ్యక్తిని టచ్ చేయడంతో ఏసీబీ దాడులు
- కూడేరు ఎంఈఓ పాపం పండిందని ఊపిరి పిలుచుకున్న స్థానికులు



**అనంతపురం లీగల్, సెప్టెంబర్ 17 మనంన్యూస్ :** మొదటి నుండి ఆయ నపై తీవ్ర అవినీతి ఆరోపణలు వినిపించాయి.గతంలో ఒకసారి సస్పెండ్ అయిన సంగతి మరిచి అక్రమ సొమ్ము కోసం బార్ల తలుపులు తెరిచాడు. ఇష్టం వచ్చినట్లు కాదు అడ్డదిడ్డంగా తనది వెనుకబడిన కులమని సాకు చూపి ఆ నీడన చేసిన అక్రమాలు అన్నీ ఇన్ని కాదు. విద్యా వ్యవస్థనే సర్వ నాశనం చేసేలా అంతటి అవినీతికి పాల్ప డ్డాడు. ఇదే విషయంపై మనం దినపత్రికతో పాటు,ఒక బడుగుల దినపత్రిక వాస్తవాలను ఉన్నది ఉన్నట్లుగా ఓ నాలుగు, ఐదేసి కథనాలు ప్రచురించింది. ఈ కథనాలపై అప్పటికప్పుడు స్పందించిన జిల్లా కలెక్టర్ విచారణకు ఆదేశించారు. అయితే ఆ విచారణ అధికారులలో ఉన్న పాలకుల సాకు చూపి జిల్లా విద్యాశాఖ అధికారిణి విచారణను తూష్ అనిపించారు. అంతే ఇంకేముందితొండ ముదిరి ఊసరవెల్లిగా తయార న్నట్లుగా ఆయన అవతారం మార్చుకున్నాడు చిన్న పెద్ద అనే తేడా లేకుండా సొసైటీలో గౌరవంగా ఉన్న వ్యక్తులను సైతం అక్రమ కాసుల కోసం పీడిం చడం మొదలుపెట్టాడు. అంతే ఇంకేముంది ఆయన అనుకున్నది ఒక్కటి అయితే జరిగింది మరొకటి. టచ్ చేసిన వారు ఆశ మాస వ్యక్తులు కాదని తెలుసుకుని ఈ మారు ఏకంగా అవినీతి నిరోధక శాఖ అధికారులు మెరుపు దాడులు చేశారు.ప్రముఖవ్యక్తికి సంబంధించినఒకార్పొరేట్ పాఠశాల యాజ మాన్యం నుండి అక్షరాల రూ, రెండులక్షలు లంచం తీసుకుంటూ అడ్డంగా దొరికి పోయాడు మన ఎంఈఓ చంద్రశేఖర్. అంతే ఇంకేముంది యావత్ ఆ మం దలంలోని ఎందరో ఉపాధ్యాయులు, కార్పొరేట్, ప్రైవేట్ యాజమాన్యం ఊపిరి పీల్చుకున్నట్లు అయింది. ఇలాంటి చంద్రశేఖర్లు ఎందరో కరువు జిల్లాలో అక్రమ సంపాదన కోసంజలగల్లాఎందరినో పట్టిపీడిస్తున్నారు. వాస్తవానికి మండల ఎడ్యుకేషన్ అధికారులకు ఏళ్ల తరబడి ఒకే చోట ఉండడం స్థాన చలనం కాకపోవడం తో ఇలాంటి వారెందరో రూ, కోట్లకు అక్రమ సంపా దనతో పడగలెత్తారు. వారందరిపై కూడా ఎవరో సమాచారం ఇస్తే లాంటిది కాకుండా అవినీతి నిరోధక శాఖ అధికారులు కాసింత దృష్టి పెట్టిన ప్రభుత్వ ఖజానా కూడా మేలు చేసిన వారు అవుతారని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.







## మిరప పంట దిగుబడి పెంచుతున్న గ్రాసియా..




**అనంతపురం, సెప్టెంబర్ 17 మనం న్యూస్ :** మిరప పంటల కోసం 98 శాతం మిరప రైతులు గ్రాసియాను ఉపయోగించారని, ఇది మిరప పంటలకు సమర్థవంతమైన చీడ పీడల నివారిణి అని గోద్రెజ్ అగ్రోవెట్ లిమిటెడ్ సంస్థ ప్రతినిధులు తెలిపారు. మిరప పంటలో 15–25 రోజుల దశలో గ్రాసియా ను పిచికారీ చేస్తే తామర పురుగు ( త్రిప్స్) నుంచి దీర్ఘకాలిక నియంత్రణను అందిస్తుంది, రైతులు గ్రాసియాను ముందుగానే ఉపయోగించడంలో విలువను కనుగొంటున్నట్లు పరిశోధనలు స్పష్టంగా చూపిస్తున్నాయి. అదనంగా, మేము సర్వే చేసిన రైతులలో 71 శాతం మంది గత సంవత్సరం 2 సార్లు కంటే ఎక్కువగా గోద్రెజ్ అగ్రోవెట్ వారి గ్రాసియా ను ఉపయోగించారు. గ్రాసియా అనేది రైతులకు అత్యంత ప్రజాదరణ పొందిన, గో–టు–బ్రాండ్ అని ఇది పునరుద్ఘాటిస్తుందని గోద్రెజ్ ఆగ్రోవెట్ క్రాప్ ప్రొటెక్షన్ బిజినెస్ సీఈఓ రాజవేలు ఎన్.కె అన్నారు.

## నీటి సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకోండి

### ఎమ్మెల్యే బండారు శ్రావణి



**గార్లదిన్నె సెప్టెంబర్ 17 మనంన్యూస్ :** శింగనమల నియోజకవర్గంలోని 6 మండలాల్లోని సాగునీరు,తాగునీరు గురించి అధికారులతో నియో జవర్గ ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ రివ్యూ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 6 మండలాలలో సాగునీటి గురించి రైతులు, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం అవసరమైన నివేదిక సిద్ధం చేయాలని కోరారు.ముఖ్యంగా బుక్కరాయ సముద్రం,నార్పల మండలాల్లో హెచ్.ఎల్.సి. కెనాల్ ద్వారా అందే సాగునీటిపై రైతులు ఇబ్బందులు పడుతున్నారని , అధికారులు ప్రత్యేక దృష్టి ఉంచాలని పేర్కొన్నారు.త్వరలో ఉమ్మడి అనంతపురం,కడప,కర్నూలు జిల్లాలా నీటిపారుదల సమావేశంలో నియోజకవర్గతాగు,సాగునీటిసమస్యలమీదఉన్నతాధికారులకు అందించేందుకునివేదికలుసిద్ధంగాఉంచాలనిఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ ఆదేశించారు.

## బీసీ భవన్ ఏర్పాటుకు మూడెకరాల స్థలం కేటాయించండి

### బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు భాస్కర్‌బాబు – కలెక్టర్‌కు వినతి పత్రం అందజేసిన సంఘం సభ్యులు

**అనంతపురం, సెప్టెంబర్ 17, మనంన్యూస్ :** జిల్లా కేంద్రమైన అనంతపురంలో బీసీ భవనం ఏర్పాటు కోసం మూడెకరాల స్థలం కేటాయించాలని బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు వీబీ భాస్కర్‌బాబు ప్రభుత్వాన్ని కోరారు. విశ్వకర్మ జయంతి సందర్భంగా నగరంలోని పాతవూరులో గల వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయంలో నిర్వహించిన వేడుకలకు ముఖ్యఅతిథిగా హాజరైన కలెక్టర్ వినోద్ కుమార్‌కు బీసీ సంక్షేమ సంఘం సభ్యులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు భాస్కర్‌బాబు మాట్లాడుతూ దేశం జనాభాలో సుమారు 50శాతం పైగా ఉన్న 139 కులాలు వెనుకబడినతరగతుల సంబంధించిన వారని, అలాంటి బీసీ కులాలకు సంబంధించి జిల్లాకు ఒక బీసీ భవన్ లేకపోవడం ఎంతో సిగ్గుచేటన్నారు. నూతనంగా ఏర్పడిన ప్రభుత్వం వెంటనే 3 ఎకరాల ప్రభుత్వ స్థలంలో బీసీ భవన్ నిర్మాణానికి శ్రీకారం చుట్టాలని డిమాండ్ చేశారు. బీసీ భవన్ ఏర్పాటు చేసి వెనుకబడిన తరగతుల జీవితాల్లోకి వెలుగులు నింపాల్సిన అవసరం ఎంత్కెనా ఉందన్నారు. ఇప్పటికైనా జిల్లాకు చెందిన ప్రజాప్రతినిధులు బీసీ సంక్షేమ శాఖ ఉన్నతాధికారులతో మాట్లాడి బీసీ భవన్‌కు స్థలాన్ని కేటాయించేలా చొరవ చూపాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ఉన్న కాంట్రాక్టు పనులలో బీసీ, ఎస్సీ, ఎస్టీలకు 50శాతం రిజర్వేషన్లు కల్పించాలని, కాంట్రాక్టు పనుల్లో రిజర్వేషన్ శాతం కల్పించి కాంట్రాక్ట్ పనులు ఇవ్వాలని డిమాండ్ చేశారు.



త్వరలో చేపట్టబోయే నామినేటెడ్ పోస్టుల్లో కూడా జనాభా దామాషా ప్రకారం బీసీలకు పదవులు కేటాయించాలన్నారు. తద్వారా బడ్జెట్లో మేమెంతో మాకంతే అనే నినాదంతో ప్రభుత్వానికి ప్రజల తరపున గళం వినిపించే దిశగా బీసీలకు నామినేటెడ్ పోస్టులు కేటాయించాలని కోరారు. ఇండస్ట్రియల్ పాలసీలో కూడా బీసీలకు అవకాశం కల్పించాలని విన్నవించారు. కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్ఆర్ నాగభూషణం, రాష్ట్ర కార్యదర్శి సురేంద్ర గౌడ్, బహుజన యువసేన రాష్ట్ర అధ్యక్షులు వాల్మీకి చంద్రాచర్ల హరి, సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధులు సంగాల లక్ష్మీనారాయణ, విజయ కుమార్, ఈడిగ సంఘం జిల్లా అధ్యక్షులు రామ్మోహన్ గౌడ్, బీసీ విద్యార్థి సంఘం అనంతపురం జిల్లా అధ్యక్షులు విష్ణువర్ధన్, జిల్లా ప్రధాన కార్యదర్శి కేశవ్‌కుమార్,నగరఅధ్యక్షులుభరత్ యాదవ్, మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

## కర్ణాటక మద్యం పాకెట్లు పట్టుకున్న పోలీసులు

**ముదిగుబ్బ సెప్టెంబర్ 17, మనంన్యూస్ :** కర్ణాటక మద్యాన్ని పోలీసులు పట్టుకున్నారు. ముదిగుబ్బ రూరల్ సీఐ శ్యామ్ రావు, పట్నం ఎస్సై నరసింహుడు రాబడిన సమాచారం మేరకు కొండగట్టుపల్లి గ్రామ శివారులో కాపు కాసి పట్టుకున్నారు. గ్రీన్ ఫీల్డ్ హైవే రోడ్డు పక్క ముగ్గురు వ్యక్తులు తెల్లటి సంచిని వదిలేసి పారిపోతుండగా వెంటనే వారిని పట్టుకొని విచారించగాఆతెల్లటిసంచిలో315 కర్ణాటకకు సంబంధించిన టెట్రా ప్యాకెట్లు ఉన్నాయి. నిందితులను అదుపులోకి తీసుకొని మద్యాన్ని స్వాదీనం చేసుకున్నారు.

